


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 7 ఏప్రిల్ 2025 | 18 పేజీలు




# కన్నుల పండుగలా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



- ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం
- జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు
- శ్రీరామ నామస్మరణతో మార్మోగిన అపర భద్రాద్రి

**సూర్య, ఇల్లందకుంట**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగలా సాగింది. భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహోత్సవం ఇల్లందకుంట అపర భద్రాద్రిలో జరుగుతుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి (మిగతా 2లో)







# కమనీయం..రమణీయం..



- రాజన్న సన్నిధిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం
- రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన అశేష జనం
- వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా హిజ్రాలు, జోగినిలు, శివపార్వతులు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సన్నిధిలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాములైన ఉత్సవమూర్తులను గర్భగుడిలోంచి ఆలయాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కళ్యాణ వేదికకు భజాభజంత్రీలతో తీసుకవచ్చారు. పెద్ద ఎత్తున తలంబ్రాలను భక్తులు చల్లారు. ఆలయంలో పండితులు శ్రీ సీతారామచంద్రమూర్తుల (మిగతా 2లో)









# రేవంత్ రెడ్డి... రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి



- మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని చెప్పడం సిగ్గుచేటు
- సచివాలయంలో ఏఐసీసీ ఇంఛార్జీ రివ్యూ చేయడమా?
- తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్‌లా మారారని ... సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని... మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటని (మిగతా 2లో)

# కమనీయం.. రమణీయం..

(మొదటి పేజీ తరువాయి)





ఉత్సవ విగ్రహాలకు నెత్తిన జిలకర్ర బెల్లం పెట్టి బాసిగం పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సుమూహూర్తంలో శ్రీ సీతారామకళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరామచంద్రమూర్తి వారి హస్తాలతో సీతమ్మవారికి మంగళ్యధారణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఛాంబర్ ముందున వేదికను ప్రత్యేకంగా ముస్తాబు చేసి సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ సీతారాముల వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేదమంత్రోచ్ఛరణలు, రామాయణం గాధను కలుపుతూ భక్తులకు శ్రీ సీతారామకళ్యాణం విశిష్టతను తెలిపారు.

## - శివుడిని పెళ్లాడిన శివపార్వతులు

శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా దేశం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో శివపార్వతులు వేములవాడకు చేరుకున్నారు. రాజన్న సన్నిధిలో సీతారాముల కళ్యాణోత్సవం జరుగుతుంటే స్త్రీ పురుష బేదం లేకుండా శివపార్వతులు కొత్తబట్టలతో కాళ్లకి రాగి మట్టెలు, చేతులకు రాగికంకణాలతో స్వామివారిని పెళ్లాడుతున్నట్లుగా ఊహించుకుని చేతిలో త్రిశూలం, గంట, భుజానికి జోతే, నెత్తిలో జిలకర్ర, బెల్లంతో పరస్పరం తలంబ్రాలు పోసుకున్నారు. రాజన్న సన్నిధిలో శివకళ్యాణ ఉత్సవాల్లో కాకుండా సీతారాముల కళ్యాణం రోజున శివుదుని పెళ్లాడటం విశేషం.

## - తరలివచ్చిన అశేషజనం

వేములవాడ రాజన్న క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఇసుకేస్తే రాలనంతగా జనం ఆలయ పరిసరాల్లో కిక్కిరిసిపోయారు. శ్రీ రాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. కల్యాణం సందర్భంగా శనివారం రాత్రి నుంచి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజామునుంచి ఆలయంలోని ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లల్లో భారులు తీరారు. ఆలయంలో ఆర్జితసేవలు రద్దు పరచి శీఘ్రదర్శనాలు అమలు పరిచారు. పట్టణంలోని ప్రధాన వీధులన్నీ భక్తులతో నిండిపోయాయి.

## - హిజ్రాల సందడి

వేములవాడలో శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయంలో హిజ్రాలు, జోగినుల సందడి ఆకట్టుకుంది. భారీగా తరలివచ్చిన భక్తుల్లో ఎక్కువ మంది జోగినిలు, హిజ్రాలు, శివపార్వతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీ సీతారామ కళ్యాణానికి హిజ్రాలు, జోగినులు రావడం అనాదిగా కొనసాగుతుంది. శ్రీరాముడు వనవాసంలో హిజ్రాలకు వరం ఇచ్చాడని అర్ధనారీశ్వరుడిగా పేరున్న శివుడ్ని రామకళ్యాణంలో పెళ్లిచేసుకోవడం వేములవాడలో విశిష్టత. వేములవాడలో పట్టణంలోని జాత్రాగ్రౌండ్, బదిపోచమ్మ వీధుల్లో హిజ్రాలు సంచరించారు. ఆలయంలో జోగినులు, హిజ్రాలు సందడి చేశారు. రామ కల్యాణం సందర్భంగా హిజ్రాలు చేసిన సందడి భక్తులను ఆకట్టుకుంది.

## - పటిష్ట బందోబస్తు

శ్రీసీతారామ కల్యాణం సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ శేషాద్రిని ఆధ్వర్యంలో సీఐ వీర ప్రసాద్ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్పీ మహేష్ కుమార్ గిటే, సీఐ వీర ప్రసాద్, రాజన్న ఆలయ ఈవో వినోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతిర్థపు మాధవి, నాయకులు ప్రతాప రామకృష్ణ, ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపిపి రంగు వెంకటేశం, మాజీ జడ్పీటిసి నాగం కుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, చంద్రగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.









# రేవంత్ రెడ్డి... రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ "రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలి? ఎవరు వద్దు? ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారం. కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడమేంది? సచివాలయంలో కాంగ్రెస్ నేత రివ్యూ చేయడమేంది? తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?" మండిపడ్డారు. దేశ ప్రజలకు, కార్యకర్తలందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది. 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నం అని అన్నారు. రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇచ్చేది మోదీ బియ్యమే. కిలోకు రూ.37 లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మోదీదే. సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10 లే. అట్లాంటప్పుడు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందుకు పెట్టకూడదు?. రూ.10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా?. ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది. బీజేపీ కార్యకర్తలారా....గ్రామగ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించండి. వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతిపైసా కేంద్రమే చెల్లిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలనీ అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది. 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది. పాలనపై సీఎంకు పట్టులేకుండా పోయింది.హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది అని అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటన్నయ్. హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్...దేశభక్తి పార్టీ బీజేపీ. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో...హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్. చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం

(మొదటి పేజీ తరువాయి)



తరలివచ్చారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం లు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, పూలమాలలు సమర్పించారు. అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య ఇల్లందకుంట దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. దేవస్థానంలో ఈ నెల 4 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 16 వరకు కొనసాగనున్నాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తోంది. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, చలువ పందిళ్ళు భారికేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని జిల్లా వ్యాప్తంగా భక్తులు వీక్షించేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం ఆరు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు. సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డిఓలు రమేష్, మహేష్ ఏసీపీ శ్రీనివాస్, దేవస్థానం ఈవో సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్బంగా పటిష్ట బందోబస్త్

**సూర్య ఇల్లందకుంట**



శ్రీరామనవమి సందర్భంగా కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించు శ్రీ రాముల వారి కళ్యాణ మహెూత్సవానికి దాదాపు 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. ఆలయం, కల్యాణ మండపం,వి.ఐ.పి. గ్యాలరీలను ఆదివారం ఉదయమే, హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ తో కలిసి ఆయన అక్కడ ఏర్పాటుచేయబడిన బందోబస్తును పర్యవేక్షించారు. కల్యాణ మండపంకు వెళ్లే ప్రవేశ మార్గం వద్ద ఏర్పాటు చేసిన డి.ఎఫ్.ఎం.డి. లు, ఈ కార్యక్రమం కొరకు పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును, ఆలయ పరిసరాలను పోలీసు కమీషనర్ స్వయంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ తరుపున అవసరమైన అన్నీ భద్రతా చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# ఘనంగా చండీహెూమం

## - ముగిసిన వసంత నవరాత్రోత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న వసంత నవరాత్రోత్సవాలు ఆదివారం జరిగిన చండీహెూమంతో వైభవంగా ముగిసాయి. ఆదివారం అమ్మవారికి విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం చండీహెూమం నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు నీరుమల్ల తిరుపతి, ముక్క ప్రభాకర్, భక్తులు పాల్గోన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 7 ఏప్రిల్ 2025




# వైభవంగా సీతారాములోరి కళ్యాణం

**- వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**సూర్య రుద్రంగి**

శ్రీరామ నవమిని పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హనుమాన్ ఆలయాల్లో ఆదివారం సీతారాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగా అలంకరించారు.ఆలయంలో ఉదయం నుండే అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు హెూమాలు, ప్రత్యేక పూజలు





నిర్వహించారు. దాదాపు 150 మంది హనుమాన్ దీక్షాపరులు శ్రీ హనుమాన్ శోభాయాత్ర నిర్వహించగా జై శ్రీరాం, జై హనుమాన్, రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్‌కి నామస్మరణతో గ్రామం మారు మోగింది. దేగావత్ తండా, బడితండా, మానాలలో నాయకులు సీతారాములోరి కళ్యాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రంగి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాటి సీతారాముల కాలంలో ప్రజలు ఏవిధంగానైతే సుఖసంతోషాలతో ఉన్నారో అలాంటి పరిస్థితులు మళ్ళీ రావాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు ఆనందంగా ఉండాలని ఆ సీతారామస్వామి కోరుకున్నామన్నారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చలువ పందిర్లు, నీటి వసతి,అన్నదానం ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎస్ఐ అశోక్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, టెంపుల్ చెర్మన్ కొమురె శంకర్, సామ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగా నర్సయ్య, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, కేసి రెడ్డి నర్సారెడ్డి, గండి అశోక్, పూదరి మహిపాల్, ఆర్మూర్ పెద్ద నర్సయ్య, రాజలింగం, పరంధం అర్చకులు శ్రీనివాస్ శర్మ, రాములులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా సాగిన సీతారాముల కళ్యాణం

**సూర్య సిరిసిల్ల టౌన్**

శ్రీరామనవమి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని శ్రీ సీతారాముల కళ్యాణాలు అంగరక వైభవంగా నేత్రపర్వంగా సాగాయి.కోదండ రాముని కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో





జరిగాయి.జానకి జగదభిరాముల కళ్యాణ వేడుకలకు పట్టణంలోని పలు దేవాలయాలు ముస్తాబయ్యాయి.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని హనుమాన్ దేవాలయాల్లో భూదేవి తనయ సీతమ్మకు దశరథ మహారాజు కుమారుడు శ్రీరాముని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పట్టణంలోని విద్యానగర్ అభయాంజనేయ స్వామి దేవాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం,పెద్ద పోస్ట్ ఆఫీస్ శ్రీ రాముల దేవాలయం,ఆర్యవైశ్య భవనం,పద్మ నగర్ హనుమాన్ దేవాలయ%శీ%,వెంకంపేట పురజన సంఘం,సర్దార్ నగర్ గురుకుల ఆశ్రమ హనుమాన్ దేవాలయం,నెహ్రూ నగర్ హనుమాన్ దేవాలయం, గాంధీనగర్ శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.నేటి ఉదయం సీతారాముల విగ్రహాలను పట్టణంలో ఊరేగింపుగా దేవాలయాలకు తీసుకువచ్చి ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం మహిళలు భారీగా తరలివచ్చి సీతారాముల దంపతులకు ఓడి బియ్యం సమర్పించారు. తదనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# రమణీయం.. కమనీయం.. రాములోరి కళ్యాణం..

**- రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు**
**- గంభీరావుపేట శ్రీ సీతారామస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు**
**- సీతారాముల కల్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తజనం**
**- భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు**



**సూర్య గంభీరావుపేట**

శ్రీరామనవమి వేడుకలు మండల వ్యాప్తంగా కన్నుల పండువగ జరిగాయి. శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణ వేడుక రమణీయంగా సాగింది. ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. రామ నామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన ప్రాచీనమైన సీతారామస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం నేత్రపర్వంగా కొనసాగింది. 16 స్తంభాల రాతి కళ్యాణ మండపం ద్వేదివ్య మానంగా ప్రకాశించింది. శ్రీ సీతారామయ్యను బహు సుందరంగ ముస్తాబు చేశారు. పట్టు వస్త్రాలు పుష్పాలు అభరణాలు అలంకరించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మంగళ వాయిద్యాలు భక్తుల రామనామ ధ్యానాల నడుమ శ్రీరాముడు సీతమ్మ వివాహమాడారు. కోదండ రాముడు సీతమ్మ మెడలో మూడు ముళ్ళు బంధంతో ఒక్కటైన వేల భక్తజనం ఆనందంతో పులకరించి పోయారు. సీతారామస్వామి ఆలయంలోని 710 ఏళ్లుగా ఆరకుండా వెలుగుతున్న నంద దీపాన్ని భక్తులు దర్శించుకుని తరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సయ్య గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశారు. సీతారాముల కళ్యాణ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి కటక మృత్యుంజయం పాల్గొన్నారు. కల్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీతారామ స్వామి వారు సాయంత్రం నూతనంగా తయారుచేసిన చంద్రప్రభ వాహనంపై పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు, అనంతరం వారు తినడం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి, బండారి మహేష్ భానోత్ తిరుపతి నాయక్, బట్టు పీర్య, మాలోత్ ప్రకాష్,శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి,భాస్కర్,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బోయినపల్లితో పాటు నిలోజిపల్లి, తడగొండ తదితర గ్రామాల భక్తులు స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లిలో శ్రీ సీతారామచంద్ర స్వాముల ఉత్సాహ విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి వేద పండితుల మంత్రోత్సరణల మధ్య కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి వేములవాడ ఆలయ మాజీ చైర్మన్ చెన్నాడీ కమలాకర్ రావు మాజీ సర్పంచ్ గుంటి లతా శ్రీ శంకర్, తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, బిజెపి మండల నాయకులు గుడి రవీందర్ రెడ్డి, శ్రీ సీతారామచంద్ర ఆలయ కమిటీ చైర్మన్ బొజ్జ ప్రభాకర్, శివాలయ చైర్మన్ బోయిని రాజు, ఆలయ కమిటీ సభ్యులు,హనుమాన్ భక్తులు, మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆకుల జయంత్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆకుల జయంత్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో జయంత్ కుమార్ మరోసారి అధ్యక్షుడిగా గెలుపొందాడు. ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష పదవికి పోటీ పడగా తన సమీప అభ్యర్థి చింతకింది శ్యామ్‌పై 12 ఓట్ల తేడాతో జయంత్ కుమార్ గెలుపొందారు.

**- గెలిచిన అభ్యర్థులు వీరే**

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఆకుల జయంత్,ఉపాధ్యక్షులుగా బొడ్డు పరుశురాం,ప్రధాన కార్యదర్శిగా ఆడెపు మహేందర్,సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్,కోశాధికారిగా వంకాయల శ్రీకాంత్ ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా చౌటపల్లి వెంకటేశం,ప్రయాకర్ రావు వేణు కుమార్,బుస్స రామనాథం,దుమాల రాము,జంగిలి రాజు,ముంద్రాయి శ్రీనివాసులు ఎన్నికయ్యారు.కాగా గెలుపొందిన నూతన పాలకవర్గ సభ్యులను జర్నలిస్టు సంఘాల నాయకులు పలువురు రాజకీయ సంఘాల నాయకులు అభినందించారు.

## శ్రీరామనవమి సందర్భంగా శ్రీ రామసేన యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని శ్రీ మంగళగడ్డ వీరాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన సీతా రాముల కల్యాణ మహెూత్సవానికి తరలి వచ్చిన భక్తులకు శ్రీ రామసేన యూత్ (పోతుగల్ రోడ్) సభ్యుల చేతి మీదుగా మజ్జిక ప్యాకెట్లు పంపిని చేయటం జరిగింది.దాదాపు 1500 మజ్జిగ ప్యాకెట్లు భక్తులకుపంపిణీ చేయడం జరిగిందని యూత్ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు మండుతున్న నేపథ్యంలో వేసవి తాపం నుండి భక్తులకు ఉపశమనం కలిగించడానికి శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన మజ్జిగ వితరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగిందన్నారు.బండి ప్రశాంత్,బండి సతీష్, కొండ అజయ్, ప్రగత్, అనిల్, శేఖర్, వంశీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# కన్నుల పండుగగా రాముల వారి కళ్యాణం

**- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులు**

**సూర్య మెట్‌పల్లి**

డివిజన్ వ్యాప్తంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఆయా గ్రామాలలో రాముల వారి ఆలయాల్లో కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.డివిజన్ కేంద్రంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ఫంక్షన్ హాల్‌లో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. ముత్యాలు, పగడాలు, పచ్చల హారంతో.. సీతారాములు మెరిసిపోయారు. ఎస్సారెస్పీ ఫంక్షన్ హాల్‌లో వేలాదిమంది భక్తుల నడుమ రాములోరి కళ్యాణం వైభవంగా సాగింది. వేదమంత్రోచ్ఛరణలు, రామనామ స్మరణతో ఫంక్షన్ హాల్ మార్మోగిపోయింది. ముందుగా.. సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి మేళ తాళాలతో కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత, కళ్యాణ క్రతువు పూర్తి



చేసి అభిజిత్ లగ్నంలో సీతమ్మపై జీలకర్ర బెల్లం పెట్టించారు పూజారులు. తాళిబొట్టును భక్తులం దరికీ చూపించారు. రాములోరి చేతి దగ్గర ఉంచి మాంగళ్యధారణ చేయించారు. ఏడాది కోసారి జరిగే అద్భుతఘట్టం ఇది. రాములోరి కళ్యాణం చూసి భక్తులంతా పులకించిపోయారు. కొలిచిన వారి కొంగుబంగారంగా ఉన్న రామయ్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రామనామాన్ని స్మరించారు. కళ్యాణ వేదిక ప్రాంగణమంతా భక్తుల జయజయ నినాదాలతో, గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది. ఈ కళ్యాణ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీరాముడు కల గుణ సంపన్నుడని ఆయనకు ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని విడలేదని, అబద్ధం చెప్పలేదని శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని అన్నారు. రాములవారి కళ్యాణం సందర్భంగా చిన్నారులు చేసిన భక్తి నృత్యాలు, నాటికలు కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి స్వామివారి కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజమ్మా దంపతులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శ్యామల దంపతులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, ఎస్సారెస్పీ అధికారి శ్రీనివాస చారి దంపతులు, మహాజన్ నరసింహులు దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా రాముల కళ్యాణము చూతము రారండి...

**- వైభవంగా రాములోరి కళ్యాణ వేడుకలు - భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శ్రీరామ నవమిని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణానికి జగిత్యాల జిల్లాలో ప్రముఖ ఆలయాలు భక్తులతో క్రిక్కిరిసిపోయాయి. సీతారాముల కళ్యాణం చూతం రారండీ అంటూ ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు చేరుకుని చూడ చక్కని వధూ వరులుగా కనువిందు చేసిన సీతారాములను వీక్షించి పునీతులయ్యారు.వేసవి కాలం దృష్ట్యా నిర్వాహకులు ఆలయాల్లో చలువ పందిళ్ళు చేసి, త్రాగునీటీ వసతి, అన్నదానం చేశారు.జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, జగిత్యాలలోని ధరూర్ క్యాంపులోని కోదండరామ స్వామి ఆలయం, అంగడి బజార్‌లోని భక్త మార్కండేయ దేవాలయం, విద్యానగర్ సీతారామచంద్ర స్వామి ఆలయం, చిన్నగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, మార్కండేయ స్వామి, అభయ ఆంజనేయ స్వామి,బుగ్గారం మండలం చందయ్యపల్లె ఆంజనేయ స్వామి ఆలయాల్లో స్వామి వారల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి బాజా భజన్త్రీలతో మండపాలకు ఎదుర్కోలు



ద్వారా తీసుకెళ్లి వేదమాంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా, భక్తుల కొలహలం మధ్య సీతా రాముల కల్యాణన్ని వేద బ్రాహ్మణులూ,వేద పండితులు వైభవోపేతంగా, కన్నుల పండువగా జరిపారు. సీతా రాముల ఆది దంపతుల పెళ్ళికి ఇరు పక్షాల పెళ్లి పెద్దలుగా పలువురు దంపతులు కూర్చోగా వేద పండితులు కళ్యాణన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కోదండరాముని కల్యాణనికి హాజరైన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాధాలు స్వీకరించిన పిదప అన్నదానం చేశారు. హనుమాన్ దిక్షా స్వాములు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఉదయాన్నే ప్రత్యేక పూజలు చేసి స్వాముల వారి కళ్యాణంలో భాగస్వాములయ్యారు.కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, జితేందర్, జీ ఆర్, చిట్ల అంజన్న, డాక్టర్. గురువారెడ్డి, పాంపట్టి రవీందర్, ఎన్నం కిషన్ రెడ్డి, చిట్ల శంకర్, అశోక్ రావు, వెంకట్ రావు, గట్టు గంగయ్య, సురేందర్, మల్లారెడ్డి,గాదే మహేష్, బియ్యాల కొమురయ్య, బియ్యల శేఖర్, మ్యాకల వెంకటేష్, కొంద్ర లక్ష్మణ్,కొంద్రా భీమేష్,మ్యాడం సాంబయ్య, గడ్డం నారాయణ,కిషన్,పెద్ద సంఖ్యలో భక్తులు, దిక్షా స్వాములు పాల్గొన్నారు.



# ముందస్తు బడిబాట

**- సర్కారు బడి పిలుస్తుంది**

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రేగుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతి కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ బాబు మాట్లాడుతూ..పాఠశాలలో విద్యార్థులకి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ద్వారా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియంలో విద్యా అందుతుందని, క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్నామని సకల వస తులు కల్పిస్తున్నామని అన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కరపత్రాలు పంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచేందుకు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.నర్సింగరావు, పి.అనిల్, ఎం.రాజరత్నం, డి.గోవర్ధన్,పి.శైలజ పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ జెండా ఆవిష్కరణ

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ఆద్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు మల్యాల మారుతి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే బిజెపి ఆతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించి దేశం మొత్తం కాషాయమవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, అల్లూరి బాపు రెడ్డి,జిల్ల సత్యనారాయణ, మహేష్, గణేష్, శ్రీకర్,గడ్డం జీవన్ రెడ్డి, పిడుగు ఆనంద రెడ్డి, రాజ రెడ్డి, ప్రణీత్, మ్యాకల రాజేష్, దయ్య లక్ష్మి నర్సయ్య, శివ కుమార్, కిషోర్, గంగ మల్లయ్య, రాజ శేఖర్,మధు ఉన్నారు.

# శ్రీ సీతారాములు కళ్యాణం చూద్దాము రారండి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం రోజు నవమి సందర్భంగా స్వయంభూగా కొండ పై వెలసిన శ్రీ సీతా రాములు కళ్యాణం నవీన్ శర్మ వేద మంత్రోచ్చారణతో అంగరంగ వైభవంగా కమనీయంగా రమణీయంగా కనువిందుగా గ్రామంలోని ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు, హనుమాన్ దీక్షా స్వాముల జై శ్రీరామ్ నినాదాల మధ్య శ్రీ సీతా రాములు ఉచ్చవ విగ్రహాలకు కళ్యాణం వైభవంగా జరిగింది. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించి తరించారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

**- నియోజకవర్గం లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**
**- ఆలయాల్లో కిక్కిరిసిన భక్తులు,**
**- సీతారాముల కళ్యాణం, ప్రత్యేక పూజలు,అన్నదానం**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

శ్రీరామనవమి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో శ్రీరామనవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు, గ్రామాల్లోని హనుమాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి, శివాలయాల్లో, శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు, మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు, కళ్యాణ మండపంలో పచ్చని పెళ్లి పందిరి తో ముస్తాబు చేసి, అందులో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు., ఓ పక్క ఆంజనేయ స్వామి దీక్షపరులు రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అంటూ తమ భక్తుని చాటుకోగా, మరోవైపు ఆలయ అర్చకులు వారి పాటలతో రాములవారి కల్యాణాన్ని నిర్వహించారు, కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి



వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, మెట్పల్లి మండలం వే పేట గ్రామంలోని రామాలయంలో, మెట్పల్లి పట్టణంలోని వివిధ ఆలయాల్లో వేడుకలు నిర్వహించారు, కోరుట్ల మండలంలోని జొగిన్ పల్లి, పైడిమడుగు, మాదాపూర్,ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకూర్తి, ఎర్ధండి, అమ్మక్కపేట, మండల శివారులోని జిల్లా సరిహద్దు ప్రాంతంలో కొలువైన గండి హనుమాన్ దేవాలయంలో జై శ్రీరాం అనే మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు వేడుకలు నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు నరసింహ చారి వేదమంత్రోచరణ మధ్య భక్తులు స్వామీవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అలాగే ధర్మపురి దేవాదాయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు దంపతులు ఈవో విక్రమ్ నర్సయ్య, ఆలయ మాజీ ధర్మకర్త రాజ నరసయ్య మాజీ కౌన్సిలర్లు తిరుమల గంగాధర్ ఉప్పల రామా దేవి ప్రభాకర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గోన్నారు.







# కమనీయం.. రమణీయం.. సీతారాముల కళ్యాణం..

**- శ్రీరాముని సుగుణాలు నేటికీ ఆదర్శప్రాయం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తులు ఆదివారము సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండువగ కమనీయ.. రమనీయంగా నిర్వహించారు. ప్రతి ఏడాది చైత్ర చూద్ద నవమినాడు శ్రీరాముని జన్మదినం సందర్భంగా శ్రీరామనవమి నీ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా మండలంలోని ఆయా





గ్రామాల్లోని ఆలయాల్లో కమిటీ సభ్యులు భక్తులకు అన్ని వసతుల ఏర్పాట్లు చేశారు. కళ్యాణ వేదికలతో పాటు భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు వీలుగా చలువ పందిళ్ళు, ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటు చేశారు. భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గంగారం పరిధిలోని ఊషన్నపల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో, గంగారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు నిట్టూరి అంబరీష్ శర్మ వేద మంత్రోచ్చరణలతో, ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ మహోత్సవ వేడుక వైభవపీతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు ఒకటే మాట ఒకే బాణము శ్రీరాముడు అనుసరించిన విధానాల్లో ప్రధానమైనదని, మాట తప్పని ఆయన సుగుణాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. దృఢ సంకల్పము ధర్మ మార్గంలో కొడుకుగా, అన్నగా, భర్తగా, శిష్యుడిగా, స్నేహితుడిగా, పాలకుడిగా పాటించిన ధర్మ నియమాలు నేటికీ స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. మానవుడిగా జన్మించి మనుషులు పడే కష్టాలను అనుభవించి ఆదర్శంగా నిలిచిన భగవంతుడు శ్రీరాముడు సత్యంతో లోకాలను, దాన గుణముతో దీనులను, శుశ్రువాతులతో గురువులను, పౌరుషంతో శత్రువులను, ధర్మంతో సమస్తాన్ని గెలిచిన శ్రీరామచంద్రుడు నేటికీ ఆచంద్రార్కం ఆదర్శప్రాయుడని ఆయన బాటలో నేటి యువత నడవాలని సూచించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడమే బిజెపి సిద్ధాంతం

**- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రపంచపటంలో అత్యంత శక్తివంతమైన దేశంగా భారతును నిలిపేలా నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఉద్ఘాటించారు. బిజెపి 45వ ఆవిర్భావ వేడుకలను పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చందపల్లి, నిమ్మనపల్లి గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించిన ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజిపాయి, లాల్ క్రిష్ణ అద్వాని సారధ్యంలో ఏర్పడి, సాంస్కృతిక విలువల పరిరక్షణే ధ్యేయంగా రికార్డులను బద్దలు కొడుతూ అనేక రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో కొనసాగుతున్నదని తెలిపారు. దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి



కట్టుబడిన బిజెపి ప్రభుత్వం చివరిపంక్తిలో వ్యక్తికి సైతం తొలిపంక్తిలో ఉన్న వ్యక్తి పొందే ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపించడం గొప్ప విషయమన్నారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ఎన్నికయ్యాక ప్రపంచంలోనే అగ్రగామిదేశంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జమ్మూ కాశ్మీరులో ఆర్టికల్ 37రద్దు, అయోధ్యలో బాలరాముడి అద్భుత మందిర నిర్మాణం, సిఏఏ, ఎన్ఆర్సి అమలు, పటిష్టమైన టాప్ 5వ ర్యాంకు ఆర్మీ ఏర్పాటులో ఏనలేని కృషి చేసిందన్నారు. పెద్దపల్లి రైతాంగానికి ఎస్సారెస్పీ డి83, డి86 కాలువల ద్వారా జిల్లాకు రెండుతడులు సాగునీరు అందించాలని ప్రదీప్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కాలువల నీటిపారకంపై ఆధారపడ్డ రైతులు లక్షల ఎకరాలలో మొక్కజొన్న, వరి సాగుచేయడం జరిగిందన్నారు. నీళ్ళకోసం అధికారులను నిలదీస్తే, ఉన్నతాధికారులకు పైరవీలు చేసుకోవాలని సూచిస్తుండటం సిగ్గుచేటని విమర్శించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానిక మంత్రి, ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, నాయకులు తంగెడ రాజేశ్వరరావు, మేకల శ్రీనివాస్, పోల్సని సంపత్, ఈర్ల శంకర్, ఒల్లె తిరుపతి, రాజం మహంతకృష్ణ, కారెంగుల శ్రీనివాస్, మహేందర్ యాదవ్, కావేటి రాజగోపాల్, ఉప్పు కిరణ్, ముంజ రాజేందర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు హరీష్, గుడ్ల సతీష్ పాల్గొన్నారు.

## కార్యకర్తల త్యాగఫలితమే నేటి బిజెపి

**- దేశాన్ని విశ్వగురుగా నిలపడమే లక్ష్యం**
**- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దేశాన్ని విశ్వగురుగా నిలపాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బస్ స్టాండ్ కూడలిలో పార్టీ పతాకావిష్కరణ చేసిన అనంతరం గుజ్జుల మాట్లాడుతూ, అనేకమంది జాతీయవాద కార్యకర్తల ప్రాణ త్యాగఫలితమే నేటి బిజెపి అని, వారి కష్టం వల్లే 25రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోందన్నారు. ప్రపంచంలోనే క్రమశిక్షణ కలిగిన అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవతరించడం వెనక కార్యకర్తల అకుంటిత దీక్ష, మొక్కవోని ధైర్యం, సడలని పట్టుదల ఉందని గుర్తు చేశారు. 45యేళ్ళ క్రితం శ్యామాప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారి వాజిపాయ్, లాల్ క్రిష్ణ అద్వాని వంటి దేశభక్తుల చేతిలో రూపుదిద్దుకున్న భారతీయ జనతా పార్టీ అంచెలంచెలుగా ఎదిగి, దేశాన్ని తిరిగి అఖండ భారత్ ఏర్పాటి దిశగా తీసుకెళ్ళడం మంచి పరిణామమని గుజ్జుల పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి ఆధరణ లేదని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను గుజ్జుల తిప్పికొట్టారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి కమలం జెండాను పాతబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. నిజాయతి గల కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని తెలిపారు. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగా చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి, మంథెన క్రిష్ణ, పెండ్యాల కరుణాకర్, మౌటం నర్సింగం, పుట్ట రవి, గనెబోయిన రాజేందర్, ఎండి ఫహీం, సతీష్ గౌడ్, కుక్క వంశీ, శ్రీనివాస్ గౌడ్, కొమిరిశెట్టి రమేష్, జాపతి రాజేష్, రాజం కొమురయ్య, సిలివేరి ఓదెలు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రామచేంద్ర స్వామి కల్యాణనికి హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ధర్మారం**

శ్రీ రామ నవమి సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండల కేంద్రంలోనీ రామాలయాన్నీ సందర్శించి రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు



స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త నర్సింలు, ఒరేం చిరంజీవి, పాలకుర్తి రేణుక-రాజేశం గౌడ్, కాంపెల్లి రాజేశం పాల్గొన్నారు.

## కన్నుల పండుగా సీతారాముల కళ్యాణం

**- పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

**సూర్య ఎలిగేడు**



శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం ఎలిగేడు మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. సుల్తాన్పూర్‌లోని రామాలయం, ఎలిగేడు కోదండ రామాలయం, ర్యాకల్ దేవ్ పల్లిలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి ఆలయం, లాలపల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాలలో సీతారాముల కళ్యాణం అశేష భక్తజనుల మధ్య వేద పండితులు సాంప్రదాయ సాంప్రదాయ బద్దంగా కళ్యాణం జరిపించగా, భక్తులు ఆనందంతో పులకించిపోయారు ఆలయాలలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. చలువ పందిళ్లు వేసి,తాగు నీటి వసతిని కల్పించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే సుల్తాన్ పూర్, ర్యాకాల్ దేవుపల్లి గ్రామాల్లో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, కొండ తిరుపతి గౌడ్, వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



శ్రీరామనవమి పర్వ దినాన్ని పురస్కరించుకొని 8 ఇంక్లైన్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు కన్నుల పండుగల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఏరియా జనరల్ మేనేజర్ వెంకటయ్య సతీమణి శ్రీమతి వనజా వెంకటయ్య, అఫీషియటింగ్ జీయం శ్రీమతి లీలావతి రాముడు హాజరైనారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీ జగ న్నాథ ఆచార్యులు శాస్త్రోక్తంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఏజీఎం ఎర్రన్న, సివిల్ డిజి యం ధనుంజయ వివిధ విభాగధిపతులే కాక అశేషజనవాహిని హాజరై స్వామివారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి పులకించిపోయారు. ఈ వేడుకలకు టూ టౌన్ పరిధిలోని పోలీసులు, ఆర్ జి టూ భద్రతా విభాగపు అధికారి షరీఫ్ మహ్మద్ పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. కళ్యాణం అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వనములో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



బిజెపి ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొన పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ పెద్దపల్లి పట్టణంలోని చందపల్లిలో మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో నిమ్మనపల్లి గ్రామంలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్ది ప్రపంచశాంతి, అంతర్జాతీయ న్యాయంలో భారత పాత్రను పెంచడం మొదలగునవి బిజెపి పార్టీ బైలా లో ఉన్న కొన్ని విశాలమైన ఆశయాలు. అంతాకాకుండా దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్ది పౌరులందరికీ కుల, మత, లింగ భేదాలు లేకుండా రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించడం పార్టీ ఆశయాలుగా పెట్టుకుంది అన్నారు. జమ్ము కాశ్మీర్లో 37 ఆర్టికల్ రద్దు చేయడం, అయోధ్యలో రామ జన్మభూమి నిర్మించడం గాని, సి ఏ ఎన్ ఆర్ సి బిల్లు ప్రవేశ పెట్టారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక పటిష్టమైన దేశంగా తీర్చిదిద్దడమే కాకుండా భారతదేశ ఆర్థిక వ్యవస్థ గత ప్రభుత్వాలు సాధించలేని విధంగా మెరుగుపడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, మేకల శ్రీనివాస్ పోల్సని సంపత్, ఈర్ల శంకర్, ఓల్లే తిరుపతి రాజం మహంత కృష్ణ, ఓదెల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మహేందర్ యాదవ్ కావేటి రాజగోపాల్, ఉప్పు కిరణ్, ముంజ రాజేందర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు హరీష్, గుడ్ల సతీష్ పలువురు పాల్గొన్నారు.

# బిటి రణదివే ఆశయాలు కొనసాగిద్దాం

## - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కార్మిక ఉద్యమ నాయకులు సిఐటియు అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే 35వ వర్ధంతి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ కామ్రేడ్ బి. టి. రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా కో-కన్వీనర్ కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. అనంతరం పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకులు,సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు 1970లో మొట్టమొదటి అధ్యక్షులుగా పనిచేశారని ,భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని, వారి తండ్రి ఆదాయపు పన్ను అధికారిగా పనిచేశారని కామ్రేడ్ బిటి రణదీవే పూర్తి పేరు బాలచంద్ర త్రయంబక రణదీవే ఆయన చిన్న నాటి నుండి చదువులో ముందున్నారని, చదువుతోపాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి స్నేహితులకు రాజకీయాలు వివరించేవారని




అన్నారు. మొదట టెక్స్టైల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, తర్వాత రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించారన్నారు. 1928లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు అయ్యారని నాటి నుండి ఏఐటీయూసీ నాయకులుగా 1969 వరకు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో సంస్కరణ ధోరణి రావడం వల్ల కార్మిక వర్గానికి నష్టం చేసే ధోరణులు వచ్చాయని స్వాతంత్రం వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమంలో పార్టీలో రెండు పెడదారులు ఉండడంవల్ల 1964 ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి సిపిఎంగా విడిపోవడం జరిగిందని, అయినా సిపిఎం వైపు నిలబడ్డ బి టి .రణధీవే సిపిఎం లోనే ఉంటూ ఏఐటియుసిలో చురుకుగా పని చేశారని కార్మికులకు వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా ఉమ్మడి కార్మిక సంఘం లో పనిచేయడం సాధ్యం కానీ స్థితిలో 1970లో ఐక్యతా పోరాటమ నే నినాదంతోనా సిఐటియు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఏర్పడిందన్నారు. సిఐటియుకు మొట్టమొదటి అధ్యక్షులుగా 1970లో ఎన్నిక య్యారని అన్నారు. జౌలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కార్మికుల ఉద్యమ నాయకురాలు విమలా గారిని 1949లో వివాహం చేసుకున్నారని అన్నారు. 1979లో శ్రామిక మహిళల మహాసభలు నిర్వహించారని శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని, దేశంలో సగభాగంగా ఉన్న మహిళలు ఉద్యమాల్లోకి రావాలని, వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చల వినోద్, మహ్మద్, సాగర్,భుపెల్లి రాజేష్, శివ,హరి, లక్ష్మణ్, నరేష్, గంగా స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం

## - ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమం డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ నిర్వహిస్తున్నారు.దేశానికి డా. బిఆర్ అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం ఈ కార్యక్రమం లక్ష్యం. వారు జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇవ్వటం, వారి వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మౌనం పాటించటం కార్యాచరణతో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్




ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు, నల్ల శ్యామ్ నిర్వహణలో ఆదివారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్థలో సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బాబాసాహెబ్ అని కూడా పిలువబడే డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త రాజకీయవేత్త భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి అధ్యక్షత వహించడం దేశానికి మొట్టమొదటి న్యాయ మంత్రిగా పనిచేసినందుకు ఆయన బాగా ప్రసిద్ధి చెందారని ఈ సందర్భంగా కొనియా డారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి బండ శంకర్, మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, సీనియర్ అంబేద్కర్ వాది కొప్పుల వెంకటరమణ, కంటే అంజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ ఉపాధ్య క్షులు బిరుదుల లక్ష్మణ్, అంబేద్కరిస్ట్ కాయితీ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, సీనియర్ అంబేద్కర్ వాది దాసరి లక్ష్మణ్, పల్లె రవి, బొల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ, మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ల జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వ ర్యంలో ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టం పై సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, సఖి, భరోసా,మహిళా చట్టాలపై రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే.కృష్ణా రెడ్డిలు అవగాహన కల్పించారు. ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యాలయం లో జరిగిన ఈ అవగాహన సదస్సుల్లో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షు డు హరి ఆశోక్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకల్లో 20 మంది నిరుపేద వయోధికులకు పాద రక్షలు, గొడుగులు హరి ఆశోక్ కుమార్ అందజేశారు.



కలెక్టర్ సత్యప్రసాద్ సూచనల మేరకు వయోధికులకు అండగా ఉంటూ ఆర్డీవోలకు వృద్ధుల సమస్యల పరిష్కారంకు కేసులు దాఖలు జేస్తూ వారి సంక్షేమంకు కృషిచేస్తున్న సీనియర్ సిటీజేన్స్ జిల్లా, డివిజన్, మండల,గ్రామాల ప్రతినిధులను హరి ఆశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సె లింగ్ అధికారులు పి.సి.హన్మంత్ రెడ్డి, పబ్బా శివానందం, రాజ్ మోహన్,ాజయ్య, ఉపాధ్యక్షుడు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యద ర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారా యణ,జిల్లా టీ బీసీ జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ, సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల మండల మహిళా అధ్యక్షు రాలు బైరి రాధ, వివిధ సంఘాల నాయకులు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్, జర్నలిస్టు అల్లే రాము, సింగం గంగాధర్,సింగం భాస్కర్, కాలగిరి గంగారెడ్డి, ఎం డి.ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్,యాకూబ్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్,టీ ఎన్జీఓ,టీ రెవెన్యూ,వివిద యువజన,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**




శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా ఆదివారం కోరుట్ల లోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు.ఉదయాన్నే ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్-రమ్య దంపతుల ఆద్వర్యంలో శ్రీరామునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.విద్యాపీఠం ఏ విధంగా ఆవిర్భవించింది వివ రించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి చెట్పల్లి శంకర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ రాజ గంగాధర్,సభ్యులు ముదిగొండ రాజేశం, బీమనాతి రాజగంగారం, ప్రబంధ కారిణి సహ కార్యదర్శి కొత్త సందీప్, సభ్యులు అందె శివ ప్రసాద్,కొండ బత్తిని అమర్నాథ్,తాడికొండ విశాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ మరియు ఆచార్య బృందం పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా రాములోరి కళ్యాణం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట, రూరల్ మండలం లోని హన్మాజిపేట గ్రామాల్లో గల ఆంజనేయస్వామి, రామాలయం లో శ్రీరామ నవమిని పురస్కరించు కొని ఆదివారం సీతా రాముల కళ్యాణంను కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ కమిటీల అద్వర్యంలో కళ్యానోత్సవానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో ఆలయ కమిటీ సభ్యులు, అంజన్న స్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవం సంద ర్భంగా జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయక త్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు పని చేస్తున్నారని రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటుకుంటుందని అన్నారు. జగిత్యాల పట్టణంలో అన్ని వార్డు లల్లో బిజెపి పార్టీ బలమైన అభ్యర్థులు ఉన్నారని జగిత్యాల మున్సిపల్ కైవ సం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, బిజెపి నాయకులు ఇట్యాల రాము,ముద్దం రాము, వోడ్నాల మహేశ్,వోడ్నాల రమేశ్, నాగభూ షణం, రాగిళ్ల నారాయణ, కొక్కు రాములు, మామిడి సతీశ్, బండారి మల్లేశం, జంగిలి మహేష్, సిరిపురం బాలాజీ, జంగిలి రమేశ్, తుమ్మనపల్లి రాజశేఖర్,సుభాశ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**సూర్య మేడిపల్లి/బీమారం**



మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్య క్రమానికి జిల్లా విద్యాధికారి రాము పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ పాఠశా లలో కూడా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యా బోధనను అందిస్తు న్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ జవ్వాజి అశోక్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య, బీమారం తాజా మాజీ సర్పంచ్ చెక్కపెల్లి అరుణ,తాజా మాజీ ఉప సర్పంచ్ బస్వరాజుల రాజు,కమ్మరిపేట తాజా మాజీ సర్పంచ్ పిట్టల లక్ష్మి,దేశాయిపేట్ తాజా మాజీ సర్పంచ్ నంచారి స్వప్న,నాంపల్లి నర్సయ్య, రాకేశ్, రావిగౌడ్, రాజ బోసు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**సూర్య, హుజురాబాద్**

హిందువులు పరమ పవిత్రంగా భావించే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం హుజురాబాద్ పట్టణంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామకృష్ణాలయ ఆవరణలో, హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయ స్వామి, సరస్వతి ఆలయ ప్రాంగణంలో, విద్యానగర్‌లో, బుడగ జంగాల కాలనీలో వేద పండితులు, ఆచార్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. రామాలయ పరిసర ప్రాంతంలో జరిగిన కళ్యాణంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ క్యాస చక్రధర్ దంపతులు, పాటి మీద ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఎస్విఆర్ పాఠశాల అధినేత జగన్ దంపతులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక



శ్రీనివాస్ దంపతులు కళ్యాణాన్ని దగ్గరుండి జరిపించారు. చెరుకుపల్లి శ్రీధర్ ఆచార్యులు, సంజయ్ చారి, నిఖిలాచారి, రామాచారి శ్రీరామ కళ్యాణ మహోత్సవాన్ని హిందూ సాంప్రదాయ ప్రకారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిఖిలాచార్యులు శ్రీ రామ కళ్యాణం పూర్వపరాలను అత్యంత విశేషణాలతో కూడి భక్తులకు వివరించారు. పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వేద పండితులు తిరునగరి తిరుమలేష్ అయ్యగారు, కుర్చీ ప్రదీప్ శర్మ తదితరులు కళ్యాణ మహోత్సవాన్ని అధ్యంతం భక్తి భావంతో నిర్వహించారు. హుజురాబాద్ తో పాటు తుమ్మనపల్లి, సింగాపూర్, రంగాపూర్, కందుగుల, చెల్పూర్‌తో పాటు పలు గ్రామాల్లో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్ర ఆగయ్య, బుర్ర నటరాజ్, ఆకుల సదానందం, భూసారపు శ్రీనివాస్, అపరాధ ముత్యం రాజు, శ్రీనివాస్, చైతన్య, దాసి కుమారస్వామి, క్యాస ఉపేందర్, మూగల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నగునూరు గ్రామంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- బిజెపి పార్టీ విజయాలను ప్రజలకు తెలియజేయాలి**

**- మాడిశెట్టి సంతోష్ కుమార్, కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు**

**సూర్య కొత్తపల్లి,కరీంనగర్ రూరల్**

భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగునూరు గ్రామంలో బీజేపీ జెండాను ఎగరవేసిన కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన పార్టీలో ఉండడం పనిచేయడం గర్వకారణంగా ఉంది అదేవిధంగా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం పరంగా పార్టీ నిర్మాణం కోసం శామ ప్రసాద్ ముఖర్జీ దీన దయాల్ ఉపాధ్యాయ వాజ్పేయి ఎస్కే అద్వానీ ఎందరో మహానుభావులు ఆశయాలకు అనుగుణంగా నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ అత్యున్నత స్థాయికి చేరింది దీనికి తోడు భారతదేశాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచుతూ దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే మూడవ స్థానంలో నిలిపిన



పార్టీగా చరిత్రకి ఎక్కింది. అదేవిధంగా ఈ రోజున పార్టీ ఇంతలా అభివృద్ధి చెందింది అంటే బిజెపి ఆనాటి నాయకులు పార్టీ సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగాలు చేసి పార్టీని బ్రతికించుకున్న కాపాడుకున్న తీరును ఎల్లప్పుడూ మనించుకుంటూ ఆ మహనీయులందరికి శతకోటి వందనాలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బండి సంజయ్ సారథ్యంలో పోరాట పటిమతో పార్టీ ప్రతిపక్ష స్థాయికి చేరింది. నేడు అబద్ధ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజా వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్న తీరు గతంలో బిఆర్ఎస్ పార్టీ అనుసరించిన వైఖరి ప్రజలు గమనిస్తున్నారు. కానున్న రోజుల్లో బిజెపి పార్టీకీ అవకాశం ఇవ్వాలని ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఇటు టిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగిరే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ దిశగా పనిచేస్తూ ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సునీల్ రాఘవేందర్ రెడ్డి దీపక్ తేజ, బూత్ అధ్యక్షులు రాజు, శేఖర్, సంతోష్, వినయ్, అజయ్, గ్రామ బిజెపి మండల నాయకులు అఫ్రోజ్ హరీషు, మోహన్ రెడ్డి హరికృష్ణ, ఆదిరెడ్డి,నరసయ్య, లక్ష్మణ్, నరేష్, మధుకర్, వెంకటేష్, బబ్లు, సచిన్, సంజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక 42వ డివిజన్‌లో వావిలాలపల్లి రామాలయం టెంపుల్‌లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఘనంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వైభ వంగా జరిగింది. వేధ పండితులు శ్రీమాన్ భారత ఆచార్యుల చేతుల మీదుగా ఎంతో భక్తశ్రద్ధలతో స్వామి వారి కళ్యాణం జరిపించారు. 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ మేచినేని వనజ అశోక్ రావు దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. డాక్టర్ పబ్బ కైలాష్ స్వామి వారికి తలంబ్రాలు సమర్పించారు. శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం చేసుకోవడం ద్వారా స్వామి వారి కృప కటాక్షాలు మన అందరిపై ఉంటాయి అని సంస్థ పీడా దోషాలు అన్ని తొలగి పోతాయి అని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఉండాలని ఈ గోధా కళ్యాణం చేసుకోవడం జరుగుతుంది అని ప్రధాన పూజారి వేద పండితులు శ్రీమాన్ భారత కుమార చార్యులు అన్నారు. ఈ స్వామి వారి కళ్యాణం చేసుకోవడం కోసం డివిజన్ నుంచి 1000 మంది భక్తుల వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది అని రామాలయం ఆలయ కమిటీ ప్రెసిడెంట్, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సిరికొండ పద్మ వెంకటేశం, మేచినేని పవన్ రావు,ప్రవీణ్ రావు, రమ్యకృష్ణ, నరేందర్ రావు, వేంకటేశ్వర రావు, రవీందర్ రావు, డా.సంజీవ్ రావు, వెంకట్ రత్నమ్మ, పద్మ, సుమతి, సత్య ప్రియ, డీ.రవీందర్, ఆవుల సత్యనారాయణ, మేసని మనోహర్, సవాళ్ల దేవేందర్ రామ్మూర్తి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సీతారాముల కళ్యాణం

**సూర్య, వీణవంక**





వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి, హిమ్మత్ నగర్, కొండపాక, రామకృష్ణపూర్, చల్లూరు, కొర్కల్ గ్రామాల్లో ఆదివారం సీతారాముల కళ్యాణము వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణాలకు పోతిరెడ్డిపల్లి డాక్టర్ పరిపాటి రూప శరత్ రెడ్డిలు పట్టు వస్త్రాలు తలంబ్రాలు, పరిపాటి శోభ లక్ష్మారెడ్డి, రజిత పవన్ రెడ్డిలు పుస్తే మట్టెలు, హిమ్మత్ నగర్‌లో మాజీ ఎంపీటీసీ నల్ల మమత తిరుపతి రెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుక రాగా,సీడ్స్ ఆర్గనైజర్ జడల శ్రీకాంత్ పుస్తె మస్తెలు, అదే విధంగా కొండపాక, రామకృష్ణ పూర్, చల్లూరు, కొర్కల్ గ్రామాల్లో ఆలయ కమిటి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుక రావడముతో వంద లాది భక్తుల నడుమ బాజా భజంత్రీలతో వేద పండితులు మంత్రోచ్ఛారణలతో చూడ ముచ్చటగా కళ్యాణము అంగరంగ వైభవంగా జరిగింది. అలాగే సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకొని మండలంలోని హిమ్మత్ నగర్ ఆలయ కమిటి ఆధ్వర్యంలో,కొండపాకలో దాట్ల సమ్మయ్య,దాట్ల వీరస్వామి, కొర్కల్‌లో సీడ్ ఆర్గనైజర్ అంబాల కిరణ్ ఆధ్వర్యంలో,రామకృష్ణపూర్‌లో గొట్టే రాజయ్య ఆధ్వర్యంలో,చల్లూరు గ్రామాల్లో ప్రన్నానంజనేయ స్వామి ఆధ్వర్యంలో మహా అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడ్స్ ఆర్గనైజర్ జడల శ్రీకాంత్,వూకంటి రమణా రెడ్డి,ఏలే కుమార స్వామి,ఏదెళ్ళి శ్రీనివాస్ రెడ్డి,ఏలే మధుసూదన్,సాయిరెడ్డితో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన విఎన్ఆర్ ఫౌండేషన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కొత్తపల్లి (హవేలీ) లోని రామాలయంలో నిర్వహింపబడే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తున్న భక్తుల సౌకర్యార్థమై “విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్” డా.వి.నరేందర్ రెడ్డి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా భవానికి మారుపేరైన శ్రీ సీతారామచంద్రస్వామిని ప్రతి ఒక్కరు స్మరించుకుని స్వామివారి యొక్క అడుగుజాడల్లో నడిచి ధర్మ పరిపాలనకు చేయూతనిచ్చి ప్రజల శ్రేయస్సు కొరకు అనునిత్యం పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బండ గోపాల్ రెడ్డి,చింతల శ్రీనివాసరెడ్డి, సంధి తిరుపతిరెడ్డి,సుంకే సత్యం,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

**సూర్య,చొప్పదండి**



కలియుగ దైవం శ్రీ రాములోరి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆకాంక్షించారు.శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం పట్టణంలోని రామాలయంలో, మండల లోని చిట్యాలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరాముడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆ శ్రీ రాముణ్ణి వేడుకుంటూ మొక్కుకున్నట్టు ఛైర్మెన్ తెలిపారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**సూర్య గంగాధర**



భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సదాల భాస్కర్,చేనేత జిల్లా కో కన్వీనర్ శ్రీపతి రాజేంద్రప్రసాద్, మండలం ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజు మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకుల మనోహర్, బూత్ అధ్యక్షులు ముదం అనిల్, కడపల తిరుపతి,వేముల గంగయ్య, మరియు పేరుక మహేష్, గొంటి వినోద్, గాలిపల్లి శ్రీనివాస్, బైరి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీరామ నవమి సందర్భంగా కరీంనగర్ పట్నం ఆదర్శనగర్‌లోని శ్రీ రాజా రాజేశ్వర్ స్వామి దేవాలయం (శివాలయం), శ్రీ అభయు ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలోఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ ఇంటి నుండి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు శ్రీరాముని ఎదురుకొలు కార్యక్రమం కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించినారు. దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ఇటీ కార్యక్రమం గుడి ఆధాక్షులు, కార్యదర్శిలు మెతుకు కనకయ్య, భూంరెడ్డి,జి లష్మినారాయణ,తోట సత్యం,ఈ శ్రీనివాస్, వంశీ,గోపి,రామూర్తి,శేఖర్,జి మనోహర్,శ్రీధర్ ఈ కోటి,ఈ రమేష్, మాల రెడ్డి, జయలష్మి, సుజాత,సుగుణ అమ్మ,ఆనంద,శ్రీవేణి,అనసూరయ, సరిత, రాధిక,స్వప్న,సుజాత, వినోదం అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సీత రాముల కళ్యాణ మహోత్సవం

**- రామోజీపేట లో కళ్యాణానికి పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్ లు**
**- శ్రీ సీత రాముల దీవేనలు ప్రజలందరి పై ఉండాలి**
**- మానకొండూరు ఎమ్మెల్యే. డా.కవ్వంపెల్లి సత్యనారాయణ**



**సూర్య. ఇల్లంతకుంట.**
మండలంలో రామోజీపేట గ్రామంలో శ్రీ సీతరామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవ కన్నుల పండువగా జరిపారు.కళ్యాణ మహోత్సవానికి మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వం పెల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లు పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల దాహార్థిని తీర్చేందుకు బోరు మంజూరుకు కృషి చేస్తానని,త్వరలోనే వాటర్ ట్యాంక్, షెడ్డును ఏర్పాటు చేస్తాం, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే, కలెక్టర్ లకు ప్రత్యేక పూజలను చేసి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ చరిత్రను అర్చకులు శ్రీ రుక్మభట్ల సీతరామశర్మ వివరించారు. ఆలయం యొక్క ఆవిర్భావం, యొక్క ప్రముఖ్యతలను, విశిష్ఠతలను వివరించారు.ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారని, వారి దాహార్తిని తీర్చేందుకు తక్షనమే బోరు వేసి, మోటర్ బిగించాలని ఆదేశించారు. అదే విధంగా ట్యాంక్ నిర్మాణం, సేద తిరేందుకు షెడ్లు, రూం ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గం ప్రజలకు, మండల ప్రజలకు ఆ సీతరామచంద్ర స్వామి అనుగ్రహం, ఆశీస్సులు ఎప్పటి ఉండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఏ ఎం సి చైర్ పర్సన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యక్తలు పాల్గొన్నారు. మండలం లోని గాలిపల్లి, రేపాక, వల్లంపట్ల, అనంతగిరి, జంగం రెడ్డి పల్లే, పొత్తురు, తదితర గ్రామాల్లో ని ఆలయాల్లో శ్రీ సీత రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అన్న ప్రసాధ వితరణ చేశారు.





# ప్రమాదకరంగా మారిన మూల మలుపు

**- ఇంకెన్నాళ్లకు రిపేర్లు చేస్తారు**

**సూర్య, హుజురాబాద్**
హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలోని ఎల్ఐసి ఆఫీస్ రోడ్ లో మూల మలుపు ప్రమాదకరంగా మారింది. గత కొన్ని నెలలుగా మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేరు కోసం రోడ్డును తవ్విన అధికారులు రిపేరు చేయకపోవడంతో ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయి. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ రోడ్డు మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం రోడ్డు తవ్వడంతో రోడ్డు ఇరుకుగా మారింది. దీంతో మూల మలుపు వద్ద వాహనాలు వెళ్లడం చాలా కష్టమవుతుంది. మూల మలుపు ఉండడ ంతో అవతల వైపు నుండి వచ్చే వాహనాలు తెలియక పలుసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేరు చేసి గుంతపూర్చివేస్తే ప్రమాదాలు జరగవని కాలనీ వాసులు కోరుతున్నారు.

# కొండగట్టులో ఘనంగా సీతారాముల కళ్యాణం

**సూర్య మల్యాల**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆదివారం ప్రత్యేక వేదికపై సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల - శ్రీధర్ బాబు, సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు**

**సూర్య మంథని**
మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు తో కలిసి పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా వీక్షించారు. ముందుగా స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన, అనంతరం అర్చకులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, శ్రీను బాబు కు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలందరిపై శ్రీ సీతారాముల కృప, కటాక్షాలు ఉండాలంటూ, రాష్ట్రం, దేశం సుభిక్షం ఉండాలని, పాడి పంటలు సమృద్ధి గా పండాలని శ్రీ సీతారాముల స్వామివార్లను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం..



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో సీతా రాముల వారి కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాలను అందంగా అలంకరించి చలువ పందిళ్లు వేసి కళ్యాణ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య రాములవారు సీతమ్మ మెడలో మాంగల్య ధారణ చేశారు. పెద్దపెల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ లో అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణాన్ని చూడముచ్చటగా జరిపించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మెంబర్స్ రావుల జీవన్ ప్రకాశ్ రెడ్డి,బాలసాని శ్రీనివాస్ గౌడ్,మెరుగు నరేశ్, తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సూర్య ఫోటోగ్రాఫర్.. పెద్దపల్లి**



## అంగరంగ వైభవంగా

# శ్రీరామనవమి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో.. నగరం మాజీ డిప్యూటీ చల్ల స్వరూపారాణి హరిశంకర్ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆల అర్చకులు బైరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగాయి. స్వామివారి కల్యాణోత్సవానికి డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ క్రతువులో పాలొ ్గన్నారు. కన్యాదాత తరపున కల్వకుంట్ల సహజ ప్రమోదరావు దంపతులు పాల్గొన్నారు కన్యాదాత స్వీకర్తగా పాత మాలతి శేఖర్ దంపతులు పాల్గొన్నారు. కల్యాణోత్సవానికి కళ్యాణ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చలకు అర్చకులు బైరి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయినటువంటి శ్రీరామచంద్రమూర్తి స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి ఏ%ఎబ% లాగే నిర్వహించినామని. ఆ స్వామివారు చూపిన మార్గం ద్వారా ధర్మంతో ప్రజలు నడుచుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ చల్ల సరూప రాణి హరిశంకర్ తోపాటు, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ గౌరవ అధ్యక్షులు మల్లికార్జున రాజేందర్, పెద్ద ఎత్తున భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.





## కళ్యాణం... కమణీయం.....

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### - భక్తులతో కిటకిట లాడిన దేవాలయాలు

**సూర్య గంగాధర**

శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని గ్రామాలలో భక్తులతో దేవాలయాలు కిటకిట లాడాయి. ఉదయం నుంచి భక్తులు పుణ్య స్నానాలు చేసి సీతారాముల దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. డప్పు మేళాలతో స్వామి వారి ప్రతిమలను ఎదుర్కొని తలంబ్రాలు సమర్పించారు. గంగాధర లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, లక్ష్మీ దేవిపల్లి లోని నరసింహ స్వామి దేవాలయము, గంగాధర లోని వెంకటేశ్వరా స్వామి దేవాలయం లో సీతా రాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు . ఊరు హను మాన్ దీక్షపరులు ఆయా మండపాలలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు శ్రీమాన్ సముద్రాల వేణుగోపాల ఆచార్యులు, సముద్రాల శ్యామ్ సుందరాచార్యులు, కిషోర్ చార్యులు సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపారు. చైర్మన్ దే శెట్టి నరసయ్య, కార్యదర్శి మడ్లపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ ఎల్లారెడ్డి గారు ఉపాధ్యక్షులు పొన్నం తిరుపతి,మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్ వివిధ కుల



సంఘాలు కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాయి. గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య గన్నేరువరం**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6 న స్థాపించబ డిందని అన్నారు. రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం ప్రస్తుతం 303 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ ఘనత మొత్తం ఎలాంటి ఆశ ఆకాంక్ష లేకుండా దేశం కోసం ధర్మం కోసం అంటూ పనిచేస్తున్న కార్యకర్తల కృషి అని ఈ సందర్భంగా తెలిపారు. "నేషన్ ఫస్ట్ పార్టీ నెక్స్ట్ సెల్ఫ్ లాస్ట్" అనే అనే నినాదాన్ని అనుసరిస్తూ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ యొక్క క్రమశిక్షణ కర్తవ్యనిష్ట చూసి ప్రజలు మూడోసారి అధికారంలో కూర్చోబెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రానున్నది అని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని జెడ్పిటిసి స్థానాలు అన్ని ఎంపీటీసీ స్థానాలు అన్ని సర్పంచి స్థానాలు లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రారెడ్డి జాలి శ్రీనివాసరెడ్డి అటికం రామచంద్రం బండి తిరుపతి రాజిరెడ్డి లష్మిపతి చంద్రశేఖర్ జగన్ లక్ష్మీరాజ్యం సంతోష్ సాయి దీప్ వినయ్ సంపత్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రాచీన కళలను కాపాడుకోవాలి

### - యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి

**సూర్య గన్నేరువరం**



ప్రాచీన కళలను కాపాడ ుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో గ్రామ యువకులు నిర్వహిస్తున్న చిరుతల రామాయణం మూడు రోజులుగా ప్రదర్శిస్తున్నారు. ఈ రామాయణం ఆదివారం పట్టాభిషేకం నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి హాజరయ్యారు. చిరుతల రామాయణ ప్రదర్శనానికి 5వేల రూపాయలు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా అల్లూరి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పూర్వకాలంలో సినిమాలు, టీవీలు లేకముందు గ్రామీణీలు అంతా రామాయణం, మహాభారతం, నాటకాలు వేసి కళ్ళకు కట్టినట్లుగా చూపించేవారని సినిమాలు టీవీలు సెల్ ఫోన్స్ రావడంతో ప్రజలంతా భారతీయ ప్రాచీన కళలను మార్చి పోతున్నారన్నారు. చీమలకుంటపల్లె గ్రామస్తులు అందరూ కలిసి ప్రాచీన నాగరికతల్లో భాగంగా రామాయణాన్ని ప్రదర్శించడం పట్ల అభినందించారు. అనంతరం రామాయణం కమిటీ సభ్యులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయణ గురువు దీతి రాజు, కుసుంబ తిరుపతి.గ్రామశాఖ అధ్యక్షుడు బామండ్ల ఆంజనేయులు మరియు జంగిటి ప్రకాష్, బామండ్ల రమేష్, ధనబోయిన లక్ష్మయ్య, బామండ్ల అంజేందర్,పకిడే వీరేశం, కర్ర కొమురయ్య , కుసుంబ శ్రీకాంత్, గాజే రాజశేఖర్, లాసాని హరీష్, బామండ్ల నర్సయ్య, సాంబు రాజయ్య,లాసాని చిరంజీవి, లాసని సంతోష్ గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులూ అధిక సంఖ్యలో భక్తులు , ప్రజలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రలో విధిగా నియమాలను, పద్ధతులను పాటించాలి

### - హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ నద్వీబి

**సూర్య కరీంనగర్ టౌన్**




హజ్ యాత్ర 2025 సంవత్సరానికి వెళ్లేవారు హజ్ యాత్రలో భాగంగా కనీస నియమాలను క్రమం తప్పకుండా పాటించాలని మాస్టర్ హజ్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ నద్వి సందేశం ఇచ్చారు. నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో లబ్బయిక్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా డిజిటల్ పద్ధతిలో రెండవ శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ హాజరై హజ్ యాత్రకు వెళ్లే వారికి పూర్తిస్థాయి నియమాలను, పద్ధతులను కూలంకషంగా వివరించారు. లబ్బయిక్ హజ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సొసైటీల ద్వారా పొందేటువంటి సేవలు, విమానయానం, ఇమ్మిగేషన్, వసతులు, సౌకర్యాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ మాస్టర్ ట్రైనర్ ముఫ్తి ఆసీఫుద్దీన్ నద్వి, లబ్బయిక్ హజ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హక్, ఉపాధ్యక్షుడు హాఫిజ్ ముదస్సిర్ రహమాన్, ప్రధాన కార్యదర్శి హాఫిజ్ రిజ్వాన్, సభ్యులు అబ్దుల్ కరీం జాహిద్, హాఫిజ్ వసీముద్దిన్, సాధక్ అలీ, తాజ్, హాఫిజ్ తో పాటు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన హజ్ యాత్రికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు

**సూర్య కొత్తపల్లి.......**

నగరపాలక సంస్థ పరిధిలో గల కొత్తపెల్లి వార్డులో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని చిన్న గుట్ట వద్ద గల శ్రీ సచ్చిదానంద స్వామి ఆశ్రమ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు చుట్టూ పది -పదిహేను గ్రామాల ప్రజలు హాజరై వేడుకలను తిలకించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను ఉత్సవ కమిటీ బాధ్యలు ఏర్పాటు చేశారు. రుత్వికుల వేదమంత్రోచ్ఛారణల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. కళ్యాణం అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా సుమారు 30 వేల మంది స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ కన్వీనర్ నారాయణరెడ్డి ఆలయ కమిటీ బాధ్యులు బండ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సచ్చిదానందశ్రమము ఆవరణలో ప్రతి ఏటా నిర్వహించే విధంగానే ఈ ఏడు కూడా స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని... భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. అదేవిధంగా భద్రాచలం లో జరిగే స్వామివారి కళ్యాణం మాదిరిగానే ఇక్కడ కూడా కళ్యాణక్రతును వేద పండితులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆలయ ట్రస్ట్ కన్వీనర్ నరహరి నారాయణరెడ్డి ఆలయ కమిటీ బాధ్యులు బండ గోపాల్ రెడ్డి, కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వాహకులు ఉదయ భాస్కర్, సంగెం రాధాకృష్ణ, మరియు నాయకులు గోపాల్ రెడ్డి, భోగ సుదర్శన్, కిషన్ రెడ్డి, స్వర్గం మునీందర్ ల తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## కమనీయం కడురమణియం రాములోరి కళ్యాణ వైభోగం

**సూర్య చొప్పదండి**



కమనీయం కడురమణియం సితరాముల కళ్యాణ వైభోగం అన్న చందంగా వేదమంత్రాల మద్య అభిజిత్ లగ్నంలో చొప్పదండి సితరామచంద్రస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది.చొప్పదండి పట్టణంలోని వేల ఏళ్ల సంవత్సరాల చారిత్రాత్మక చరిత్ర కల్గిన రామాలయంలో జరిగిన రాములోరి కళ్యాణోత్సవం లో వేలాదిమంది భక్తులు పాల్గోన్నారు.ఆలయ అనువంశిక అర్చకుల పర్యవేక్షణలో కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగగా యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నిర్వహణ లో ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారు.దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానం లో వేలాదిమంది పాల్గోన్నారు.ఆలయ పునర్నిర్మాణం కోసం బాల ఆలయం నిర్మాణం త్వరలో నే పనులు ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు.నిర్మాణం కోసం ధన కనక వస్తు రూపంలో సహకరించే దాతలు ఆలయ అబివృద్ధి నిర్వహణ కమిటీ ని సంప్రందించాలని కోరారు.యజ్ఞిణికులు సింహాచలం మురళిమేహనచార్యుల వేదమంత్రాల మద్య జరిగిన కళ్యాణోత్సవం లో మాజి ఎమ్మేల్యే సుంకె రవిశంకర్, మాజి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజరేడ్డి,ఆలయ అనువంశిక అర్చకులు సింహాచలం జగన్ మోహన్ స్వామి,సింహాచలం హరికృష్ణ స్వామి, సింహాచలం ప్రభాకరచార్యులు, సింహాచలం విశ్వమేహన్ స్వామి,యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏలిగేటి సంజివ్,ఖాజు,గుంటి శ్యాం, జిట్టకూమార్ మాత యూత్ క్లబ్ సభ్యులు హిందు సంస్థలు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ తెలంగాణ చౌక్ లో పార్టీ జెండా ఎగరవేసి స్వీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు దేశ, ప్రపంచలోనే కార్యకర్తలు కలిగిన పార్టీగా బిజెపి ఎదిగిందని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందదాయకమని తెలియ జేశారు. అల్లాడి రమేష్ మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజక వర్గ, రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్, రేగుల రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఆనం నరసయ్య, కార్యక్రమం కన్వీనర్ బుర్ర మహేష్ గౌడ్, తడుక రాజు, రేగుల సంతోష్ బాబు, రెగుల శ్రీకాంత్, శంకర్, లక్ష్మీరాజు, వైభవ్ బాలరాజు, బండ మల్లేశం, ఏ రెడ్డి రాజిరెడ్డి, చారి, బూతు అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని వివిధ గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని బీర్పూర్, నర్సింహులపల్లి ,తుంగూర్ , కొల్వాయి,తాళ్ల ధర్మారం ,మంగేళ, కమునూర్ ,గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు జరిగాయి. జైశ్రీరామ్ జైశ్రీరామ్, జై హనుమాన్ జై హనుమాన్ ,జై శ్రీరామ్ అనే నామస్మరణ కాషాయ జెండాలతో కాషాయ తోరణాలతో పెళ్లి పందిళ్ళతో ముత్యాల తలంబ్రాలు వేడుకలు వధూవరుల తరఫున పట్టు వస్త్రాల సమర్పణ జీలకర్ర బెల్లం పూస్తే అలంకరణ వేడుక సంబరాలు నిజ కళ్యాణాన్ని తలపించే లాగా జరిపించి భగవాన్ నామస్మరణతో తరించిపోయారు. మండలంలోని శ్రీ సీతారాముల పుణ్యక్షేత్రం కొల్వయి గ్రామంలో శ్రీరామచంద్రుడు మందిరంలో జాతర బ్రహ్మోత్సవాలు శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవంతో ప్రారంభం అయినాయి. సీతారాముల కళ్యాణం చూడముచ్చటగా అంగరంగ వైభవంగా జరిపించారు. సీతారాముల కళ్యాణం లో భాగంగాఅన్ని కళ్యాణ వేడుకల వద్ద కళ్యాణ అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు.

# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

**సూర్య - మానకొండూర్ :**
శ్రీ రామనవమిని పురస్కరించుకొని మానకొండూర్ మండలం లోని వివిధ గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని అన్నారం,లలితాపూర్, రంగపేట, కొండపల్కల, గంగిపల్లి, గట్టుదుద్దేనపల్లి, ఈదులగట్టెపల్లి, గ్రామలతో పాటు మానకొండూర లో జరిగిన రాములోరి కళ్యాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై సీతారాముల కళ్యాణాన్ని తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. రాములోరి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలు, మేళతాళాల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించడంతోపాటు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ మల్లి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,కొండ్ర సురేష్, ఆయా ఆలయ ధర్మకర్తలు పోతర్ల అంజయ్య, వేముగంటి ప్రసాద్ రావు, మ్యాకాల రామ్ రెడ్డి, మాడ నారాయణ రెడ్డి, గడ్డం మార్కండేయ, ఆరెల్లి సంపత్ గౌడ్, భీమనపల్లి కృష్ణారి, గొల్లిపెల్లి సుధాకర్,రెడ్డి



రాంరెడ్డి, వెల్మారెడ్డి రామిరెడ్డి, కిష్టయ్య, కొలవేణి రాయలింగు, పొలం పోచయ్య, రేవల్లి రాయలింగం, అనిరెడ్డి సమ్మిరెడ్డి,వేల్పుల కొరయ్య, నాగిశెట్టి రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని బిజెపి వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించినదని, భారత దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో అధికారం ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలను అమలు పరిచి 375 ఆర్టికల్, రామ మందిరం నిర్మాణం, రెండు సీట్ల నుంచి 300 పై చిలుకు సీట్లు సాధించిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కినదని పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, మాజీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ముత్యాల రవీందర్, బాపన్న, రాజిరెడ్డి, దామోదర్, దాసరపు రాజు, ఉడుత కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఎల్లాగౌడ్, నవీన్, శంకర్, మహంకాళి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, అశోక్, కంకల సంతోష్, శివ, అరవింద్, ఓదెలు, అనిల్, దేవా రెడ్డి, రాజు, మహంకాళి శ్రీనివాస్, బిజెపి జిల్లా పదాధికారులు, పట్టణ పదాధికారులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చా నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశారదన్ మహారాజు లక్ష కిలోమీటర్ల రథయాత్ర.

**- తెలంగాణలో బానిసల భూకంపం రాబోతుంది.**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో ఈ నెలఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా విశారదన్ మహారాజ్ చేపట్టబోయే లక్ష కిలోమీటర్ల రథయాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. వేల సంవత్సరాలుగా మానవ హక్కుల నిరాకరించబడ్డ బీసీ ఎస్సీ, ఎస్టీల బానిసల భూకంపం తెలంగాణ రాష్ట్రంలో రాబోతుందని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని స్థాపించడం కోసమే విశారదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల రథయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. గడిచిన అన్ని పోరాటాల్లో బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలు బలైపోయినారని అన్నారు. దానికి నిదర్శనమే సాయుధ పోరాటం,తెలంగాణ రైతాంగ పోరాటం, భారత స్వాతంత్ర ఉద్యమం, తెలుగువారి ఆత్మగౌరవ ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలు. ఈ అన్ని ఉద్యమాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు రాజ్యం రాకుండా కుట్ర చేశారన్నారు. ఈ గుణపాఠలను పరిగణలోకి తీసుకొని బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార జేఏసీ, ధర్మసమాజ్ పార్టీ సంయుక్తంగా రాజకీయ చైతన్య సదస్సులు సమావేశాలు లక్ష కిలోమీటర్ల రథ యాత్రలో బోధించడం జరుగుతుందని తెలిపారు. చిగురుమామిడి మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి వాహనాల్లో బిసి ఎస్సీ ఎస్టీల ప్రజలు రథ యాత్ర ప్రారంభ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల అధ్యక్షుడు ఎనగందుల అనిల్, ప్రధాన కార్యదర్శులు బోయిని శ్రీకాంత్, జిల్లెల సురేష్, మండల కమిటీ సభ్యులు పైసా రాజ్ కుమార్, సుందరగిరి గ్రామ అధ్యక్షుడు హరీష్ ,అందె సాగర్, జ్ఞాన శ్రీ మహారాణి పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్.వి.ఫేటింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏపిఏ డివిజన్ అడ్రియాల లాంగ్ వాల్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ గా ప్రవీణ్.వి.ఫేటింగ్ బాధ్యతలు స్వీకరించారు. జీఎం కొలిపాక నాగేశ్వరరావు ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి విధులలో చేరారు. ఈయన మందమర్రి డివిజన్ కేకే-5 ఇంక్లైన్ నుంచి బదిలీపై అడ్రియాల గనికి వచ్చారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## మండల కేంద్రంలో జిమ్ ప్రారంభం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో ఆదివారం జిమ్ నిర్వాహకుడు మహమ్మద్ అబుజార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక వ్యాయామంతో ఆరోగ్యంగా ఉండడానికి ఈ ఎంతో తోడ్పదు తుందని అన్నారు. ఈ అవకాశాన్ని మండల యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు జావిద్, జూబేర్, బారి, సాజిద్ బేగ్, తారక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పార్టీ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగొని నిర్మల, నాయకులు కూసరాజు, కొమ్ము రాజేందర్, ముస్కు సంపత్ రెడ్డి, మంద రాంరెడ్డి, ముస్కు శివరామకృష్ణ, ఎర్ర రాజి రెడ్డి,సుమంత్, దేవేందర్, సన్నీ ,బుర్ర సాయి, మనోజ్, రాకేష్, శివ, రాహుల్, మారుతి, యశ్వంత్ ,శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య, ఇల్లందకుంట**



శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరఫున మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో హుజురాబాద్ డిప్యూటీ డాక్టర్ చందు, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్, పల్లెదవన డాక్టర్లు కళ్యాణ్, హిమజా, రోజా, హెల్త్ ఎద్యుకేటర్ పంజాల ప్రతాప్, సిహెచ్ఓ శ్యామల శ్రీనివాస్ బాలశౌరి, విజయశ్రీ, దేవేందర్ రెడ్డి అశోకు ఇతర వైద్య సిబ్బంది పాల్గొ న్నారు. అత్యవసర సమయాల్లో 108 అందుబాటులో ఉంచి ఆలయం లో పల ఆలయం బయట క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇతర అత్యవసర మందులు అందుబాటులో పెట్టుకుని క్యాంపును నిర్వహించామని తెలిపారు.

## శ్రీరామనవమి సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి దంపతులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లోక కళ్యాణార్థమై స్థానిక వావిలాల పల్లిలోని గుండు హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించబడుతున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి సతీసమేతంగా ఆలయ కమిటీ సభ్యులకు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసర్ల మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షుడు తుమ్మల రవీందర్ రెడ్డి సంపత్ రెడ్డి కిషన్ రావు శివకుమార్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఎం రవీందర్ రెడ్డి బి మహేందర్ రెడ్డి సంజీవరావు మునీందర్ మునిందర్ రాంచందర్ రెడ్డి మాధవరెడ్డి వెంకటేశ్వరరావు మాజీ కార్పొరేటర్ భూమా గౌడ్ వీర దేవేందర్ పటేల్ ,డా. కిరణ్,డా. రాజిరెడ్డి, రవీందర్ రావు పాల్గొన్నారు..


## వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

**సూర్య, కొత్తపల్లి**

వేసవి కాలంలో చల్లగా ఉండేందుకు పలు జాగ్రత్తలు ప్రజలు పాటించాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు మూడు లీటర్లకు పైగా నీళ్లు తాగాలని పండ్లు జ్యూస్ లు ఎక్కు వగా తీసుకోవాలని తెల్లటి దుస్తులు ధరించాలని మధ్యాహ్నం ఎండలో బయటకు వెళ్ళకూడదు అని లైట్ ఫుడ్ తినాలి అని ఇటువంటి చిట్కాలు పాటించి నట్లయితే వేసవిలో ఎండ నుండి ఎక్కువగా రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## తడగొండలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

**సూర్య, బోయినపల్లి..**



బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం తడగొండ గ్రామ శాఖ అధ్యక్షులు సింగరి వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి పార్టీలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రతి కార్యకర్త పార్టీ కృషి కోసం పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురాం, బిజెపి నాయకులు గుడి రవీందర్ రెడ్డి మినుకుల శ్రీనివాస్ ,ఎడపల్లి చంద్రయ్య, రేండ్ల మహిపాల్, గాదం అశోక్, బుర్ర జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ఆది వారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ%శీ%ను పురస్కరించుకొని పలువురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ దేశంలో సాధించిన విజయాలను వివరించారు. రాబోయే కాలం బిజెపిదేనని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, నాయకులు గంగిశెట్టి రాజు, పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, అంకటి వాసు, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యల్లా సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, కొలిపాక వెంకటేష్, ఎంసాని శశిధర్, కొలిపాక శ్రీనివాస్, కొడిమ్యాల పవన్, బొరగాల సారయ్య, గంట సంపత్, నరేంద్ర ప్రవీణ్, మునిగంటి నాగరాజు, ములుగురి నాగరాజు, ఆవుల సద య్య, గుర్రం సంతోష్, తాళ్లపల్లి హరీష్, పల్లె వీరయ్య, శ్రీనివాస్, కెక్కెర్ల రేణుక, గూడూరి రాంరెడ్డి, యాట రాజేష్, కన్నా, గరిగే శివకృష్ణ , అభి తదితరులు పాల్గొన్నారు.

## నేడే పవర్లూమ్ కార్మికుల దీక్ష

**సూర్య, సిరిసిల్ల టౌన్**

పవర్లూమ్ వార్పిన్ వైపని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ చౌరస్తా వద్ద నేడు 24 గంటల నేతన్నల దీక్ష చేపడుతున్నట్లు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూశం రమేష్ తెలిపారు. సిరిసిల్ల పవర్ లూమ్ వార్పిన్, వైపని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె ఆరో రోజుకు చేరింది అయినప్పటికీ ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నేడు కార్మికులతో కలిసి ఒక్కరోజు దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మూశం రమేష్ మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులు వార్పిన్ వైపని కార్మికులు చేస్తున్న సమ్మె నేటికీ ఏడవ రోజు చేరుకున్నది. ఏడు రోజుల నుండి సమ్మె జరుగుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రానందున ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు 24 గంటల నేతన్నల దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్లూమ్ వార్పిన్ వైపని,అనుబంధ రంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిలుపు నిచ్చారు. నేడు 10 గంటలకు దీక్షా శిబిరం ప్రారంభం జరుగుతుందని,కార్మిక వర్గం ఐక్యత చాటే విధంగా వేలాదిమంది కార్మికులు రావాలని ఎవరు పని చేయవద్దని పనులు బంద్ పెట్టి మన కూలి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ,సిరిమల సత్యం, కుమ్మరి కుంట కిషన్,నక్క గుండు,సబ్బని చంద్రకాంత్,వెలిగేటి శ్రీనివాస్,మచ్చ వేణు,ఎక్కల్ దేవి జగదీష్,బోట్ల వెంకటేశం,ఐరన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అటల్ జీ, అద్వానీ జీ త్యాగ ఫలితంగా నేడు అతి పెద్ద పార్టీగా బీజేపీ

## - బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యం

**సూర్య, చొప్పదండి**

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతంతో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగి అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు.అటల్ జీ, అద్వానీజీ



లాంటి ఎందరో నాయకుల త్యాగ ఫలితమే నేడు దేశంలో 25 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందన్నారు.ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురువుగా మార్చే ప్రక్రియలో నరేంద్ర మోదీ ఆలోచన విధానంతో కార్యకర్తల ందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుకారి సాయికృష్ణ, వడ్లూరి సుధాకర్, గుర్రం సమర్, సిరిపురం గంగారాం,కోటగిరి ప్రశాంత్, గంగు సంపత్, పుదరి మధు, తాటిపెల్లి సంతోష్, అఖిల్, బొడిగె ఆదిత్య, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు ప్రత్యేక అసెంబ్లీ , పార్లమెంట్ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి

**సూర్య, కొత్తపల్లి**



దేశంలో, రాష్ట్రంలో బీసీలకు ప్రత్యేక అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు కేటాయించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రత్యేక బీసీ రిజర్వేషన్లు అమలు చేసి బిసి అసెంబ్లీ పార్లమెంట్ నియోజక వర్గాలు ప్రవేశపెట్టాలని, కేటాయించాలని కోరారు. దేశంలో ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ పోరాటంలో బీసీలు వెనుక బడ్డారని అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే పూర్తిస్థాయిలో అసెంబ్లీ పార్లమెంట్ నియోజక వర్గాలు అమలు చేసినప్పుడే పూర్తి స్థాయిలో సామాజిక వర్గంకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

భారతీయ జనతా పార్టీ 45 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని పల్లె మీద ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్ల పంపిణీ చేపట్టారు. అనంతరం కంది రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. అటల్,అద్వానీ ఆశయాలతో నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కొనియాడారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, కత్తి ప్రభాకర్ గౌడ్, ఉషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, కొండ్ర సురేష్, భాషవేణి ప్రదీప్, కొండ్ర వరప్రసాద్,బొగ్గుల రమేష్, ముద్దసాని వెంకట రాజారెడ్డి, రమణయ్య, కనుకుంట్ల ఆంజనేయులు, ముద్దసాని భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభవంగా భక్తాంజనేయ రాములోరి కళ్యాణం

**సూర్య, చొప్పదండి**



శ్రీ రామ నవమి పురస్కరించుకొని చొప్పదండి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డు భక్తాంజనేయ దేవాలయంలో ఆదివారం రాములోరి కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం అభిజిత్ లగ్న ముహూర్తంలో సీతా రాముల కళ్యాణం రమణీయం కమణీయంగా వేద మంత్రాల మధ్య జరిగింది. భక్తులు వేల సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసారు. నిర్వాహకులు వివేకానంద యూత్ క్లబ్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## ఏఐటీయుసి మాజీ అధ్యక్షుడు గట్టయ్య ను పరామర్శించిన వైవిరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏఐటీయుసి యూనియన్ మాజీ అధ్యక్షుడు వై.గట్టయ్య ను ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి వైవిరావు పరామర్శించారు. బిపి ఎక్కువై అస్వస్థతకు గురై గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మాజీ అధ్యక్షుడు వై.గట్టయ్య అడ్మిట్ అయ్యాడు. గట్టయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి వైవిరావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచ్ ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, సిపిఐ సీనియర్ నాయకులు గౌతం గోవర్ధన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపూరి సూర్య, ఓసిపి-5 ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల సర్పంచ్ స్థానం ఎస్సీ వర్గానికి కేటాయించాలని వినతి ఎస్సీ కమిషన్ చైర్మెన్ కు వినతి

**సూర్య, మల్యాల**



రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా మల్యాల మండలం మేజర్ గ్రామ పంచయతీలో రిజర్వేషన్ రొటేషన్ ప్రకారం సర్పంచ్ స్థానం ఎస్సీలకు కేటాయించాలని మల్యాల గ్రామానికి చెందిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కట్కూరి మల్లేష్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్ జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులతో కలిసి శుక్రవారం జగిత్యాల జిల్లాకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మెన్ బి. వెంకటయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్యాల గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకూ ఒక్క సారి కూడా సర్పంచ్ స్థానం ఎస్సీ వర్గానికి అవకాశం రాలేదని, పాలకులుగా ఇతర వర్గాల వారు మాత్రమే అధికారం చెలాయిస్తూ ఉంటున్నారు. మండలంలోని దాదాపు చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో రొటేషన్ పద్ధతి ప్రకారం ఎస్సీలకు అవకాశం వచ్చింది, కానీ మల్యాల మండల కేంద్రంలో మాత్రం ఇప్పటి వరకు అవకాశం రాలేదు. దీనికి కారణం కొందరు రాజకీయ నాయకులు, వాళ్ల మాట జవదాటని అధికారులు, వీరి నిర్లక్ష్యం మరియు కుట్రల వల్లనే గతంలో ఒకసారి రావాల్సిన అవకాశం కూడా రాకుండా చేసారు. కాబట్టి ఇప్పటికైనా రాజ్యాంగం మాకు కల్పించిన హక్కుల ప్రకారం వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ స్థానం ఎస్సీ వర్గానికి అవకాశం వచ్చేలా చూడాలని, దానికి జిల్లా కలెక్టర్, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపాలని, లేని పక్షంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు తప్పవని, న్యాయ బద్ధమైన ఈ సాధనకోసం ఎంతటి పోరాటికైనా సిద్ధమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎస్సీ నాయకులు, ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**

భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయికల్ మండలంలో వివిధ గ్రామాలలో బూత్ అధ్యక్షులు పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. భూపతిపూర్ గ్రామంలో ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ దేశమే ముందు ఆ తర్వాతే దేహమైన,కుటుంబమైనా అనే సిద్ధాంతంతో అంత్యోదయమే లక్ష్యమై, మాజీ ప్రధాని వాజపేయి నుండి నేటి ప్రధాని మోడీ వరకు వికసిత భారతమే లక్ష్యంగా పనిచేస్తూ పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు.పార్టీ ఎదుగుదలలో కార్యకర్తల కృషి మరువలేనిది అని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నవేని వేణు,ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, ప్యాక్స్ చైర్మెన్ ఏనుగు ముత్యంరెడ్డి, బూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి జగన్, బండెల నర్సారెడ్డి,నాయకులు సంకోజి మహేష్,ఏలేటి రమేష్ రెడ్డి, కొమ్ముల వెంకట్ రెడ్డి,మండల ప్రవీణ్,మంత్రి కొమురయ్య,ఎడ్ల రాజారెడ్డి,సోమ తిరుపతి,జక్కుల పురుషోత్తం, గుండోజి శేఖర్, వాసాల రంజిత్, కటకం రంజిత్,కటకం రాజ్ కుమార్, పొద్దుటూరి యుగంధర్ రెడ్డి,, ఎల్లల రాజేష్ తదిరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ బిటిఆర్ రణదీవె 35వ వర్ధంతి వేడుకలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



కార్మిక ఉద్యమ వేగుచుక్క స్వతంత్ర సమర యోధుడు కార్మిక పోరాటాల వారధి కార్మిక ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ బిటిఆర్ రణదివేనని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు స్వతంత్ర సమరయోధుడు విద్యావంతుడు కామ్రేడ్ బిటిఆర్ 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ సీఐటీయూ అఖిల భారత తొలి అధ్యక్షులుగా 1970లో ఎన్నికై జౌళి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ 1979లో శ్రామిక మహిళా మహాసభలు నిర్వహించి శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నడిపి మహిళలు ఉద్యమాల్లోకి రావాలని వారిని ప్రోత్సహించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ బిటిఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్,నక్క దేవదాస్,గుండు రమేష్, జిందం కమలాకర్,సిరిమల్ల సత్యం,కుమ్మరికుంట కిషన్,ఎలిగేటి శ్రీనివాస్,వేణు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టుల ప్రదానం

**సూర్య, ధర్మారం**



ధర్మారంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ -ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ ఐ శేలం లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు,ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు.కుంగ్ - ఫూ నేర్చుకోవడం వల్ల దేహ దారుఢ్యంతోపాటు,ఆత్మవిశ్వాసం ఆత్మస్థయిర్యం పెంపొందడం తో పాటు ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈసందర్భంగా 120 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ రుప్లా నాయక్,డ్రాగన్ స్వార్డ్ కుంగ్ - ఫూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు,శ్రీనివాస్,హరికృష్ణ,ప్రసాద్,చందు,లింగంపల్లి రమేష్,వెంకటస్వామి విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య, మంథని**



శ్రీరామనవమి సందర్భంగా మంథని ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మంథని మున్సిపల్ పరిధిలోని హనుమాన్‌నగర్, శ్రీరామ్ నగర్ , మంథనిమండలం పైడుపల్లి గ్రామంలో, ముత్తారం మండలం లక్కారం గ్రామంలో, రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామాల్లోని హనుమాన్, కోదండ రామాలయాల్లో సీతారాముల కళ్యాణం వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు.

## మత సామరస్యాన్ని చాటుకున్న తహసిల్దార్ ఖయ్యూం

### - సీత రాములకు పట్టు వస్త్రాలు సమర్పన

**సూర్య,రాయికల్5**



రాయికల్ తహసిల్దార్ గా పని చేస్తున్న ఏం.ఏ.ఖయ్యూం విధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ,మత సామరస్యాన్ని చాటుకున్నారు. శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని రాయికల్ మండలంలోనీ అల్లిపూర్, ఆలూరు,అయోధ్య, రామాజీ పేట్,తాట్ల వాయి గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు హాజరై,పూజల్లో పాల్గొని,అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని అల్లిపూర్,అయోధ్య గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తాహసిల్దార్ ఖయ్యూం,గిరి దావర్ దంపతులు,గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన తాహసిల్దారు ను ఆయా గ్రామాల ఆలయ పాలక మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు.

# వైభవంగా రాములోరి కల్యాణం

**- రామనామస్మరణతో మార్మోగిన రాములగుట్ట, మల్కపేట రామాలయం - 30వేలకు పైగా తరలివచ్చి భక్తులు**

**సూర్య, కోనరావుపేట,**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. దీంతో రాములగుట్ట రామనామస్మ రణతో మారోగింది. అలయ అధికారులు స్వామివారి కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో ముస్తాబు చేశారు. అనంతరం స్వామివారి వైపు అర్చకులు, అమ్మవారి వైపు అధికారులు ఉండి ఎదుర్కోలు ఘట్టాన్ని అపూర్వంగా నిర్వహించారు. అధికారులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. యాజ్ఞచార్యులు మరింగంటి రామగోపాల చార్యులు, అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్ శ్రీ సీతారామస్వామి ఉత్సవవిగ్రహాలను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. పల్లకిలో స్వామివారి విగ్రహాలను ఉంచి మంగళవాయిద్యాలు, భక్తుల



భజన సంకీర్తనలతో ముస్తాబు చేసిన వేదికపైకి తీసుకువెళ్లారు. అనంతరం వేదామంత్రోచ్చరణాల మధ్య సుముర్తమున స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యధారణ చేశారు. ఈ కల్యాణ క్రతువును వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన 30వేల మంది భక్తులు వీక్షించారు. అనంతరం వెంట తెచ్చుకున్న ఒడి బియ్యం, కట్నాకానుకలను స్వామివారికి సమర్పించారు. కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ అధికారులు స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతో పాటుగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, శ్రీరామంజనేయ సేవాసమితి సభ్యులు అన్నదాన సేవలో పాల్గొన్నారు.

**హాజరైన ప్రముఖులు..**

స్వామివారి కల్యాణ తంతుకు పెద్ద ఎత్తున భక్తులు రావడంతో పాటు పలువురు ప్రముఖులు కల్యాణాన్ని తిలకించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బంద నర్సయ్య కల్యాణానికి హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఇక్కడ సూపరిండెంట్ వేంకటప్రసాద్, డీఈ మహిపాల్‌రెడ్డి, ఏఈ నాగరాజు, ఇన్‌చార్జ్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు దేవయ్య,లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, శ్రీరామంజనేయ భక్తులు తదితరులు ఉన్నారు.

## అంజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

**- రూ. 51వేలు విరాళం అందజేత**

**- జిల్లా గ్రంథాలయ చెర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



భీముని మల్లారెడ్డి పేట అంజన్న ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట శ్రీ వీరాంజనేయ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కమలాకర్ శర్మ, అజయ్ శర్మ వీరికి వేదోక్త ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగుల సత్యనారాయణ గౌడ్ అంజన్న ఆలయ అభివృద్ధి కోసం రూ.51 వేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అంజనేయస్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఎంతో చారిత్రక వైభవం కలిగిన ఈ దేవాల యం గత పాలకుల వల్ల ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుధాకర్ శర్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,రాచర్ల వెంకట్, అనుప వెంకటేష్, పత్తేం ఆంజనేయులు, వడ్ల ఆంజనేయులు, వడ్ల శ్రీనివాస్, కమ్మరి కేశవులు,కొమ్ము చంద్రం, పాతూరి రాజీ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ పార్టీ

**- బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్**

**సూర్య, ముస్తాబాద్**



దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ పార్టీ అని,భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చేయడమే బీజేపీ లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్ అన్నారు.భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావా దినోత్సవం వేడుకలను ముస్తాబాద్ పట్టణంలో బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడు ఆధ్వర్యం లో వివేకానంద ప్రధాన కూడాలి లో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. దేశం కోసం,ధర్మం కోసం పుట్టిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలు లేని ఒకే ఒక పార్టీ బిజెపి యేనన్నారు.మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుకుందన్నారు. 2047 సంవత్సరం వరకు విక్షిత భారత్ గ విరసిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెరుగు అంజగౌడ్,జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు బాధ నరేష్,క్రాంతి, ఆవిర్భావ దినోత్సవం కమిటీ మండల కన్వీనర్ శ్రీనివాసరావు,పిఎసిఎస్ డైరెక్టర్ ఎల్లా గిరిధర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎదునూరు గోపి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న,మీసా శంకర్,కొల కృష్ణ,కమిటీ కారి పద్మ,శ్రావణ్, గణేష్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలో గాలిపెల్లి గ్రామంలో బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. టపాసులు పేల్చి, స్వీట్ల పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్ గౌడ్,సుదగోని నారాయణ, బూత్ అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్, సుదగోని శ్రీకాంత్ గౌడ్, మంత్రి అరుణ్, సుదగోని వినోద్, కోమటిరెడ్డి అనిల్, ఎంగ్రడ అనిల్, ధన్ రాజ్ ముదిరాజ్,ఎంగ్రడ లచ్చయ్య, మంత్రి వెంకటేష్, బట్టు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భోగ్ బండార్ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని వకీల్ పల్లె గ్రామంలో ఈ నెల 08 వ తేదీన నిర్వహించే భోగ్ బండార్ కార్యక్రమానికి హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ ప్రవీణ్ కుమార్ ఆహ్వాన పత్రిక అందచేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ధన్వాడ శ్రీ దత్తాత్రేయాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొప్పుల గణపతి, రామగిరి మండల ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్, బానోత్ చందు, తదితరులు పాల్గొన్నారు.

## కమనియం రమనియం శ్రీ సీతరాముల కళ్యాణం

**- దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం**

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో శ్రీరామ నవమి వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు.శ్రీరామనవమి వేడుకలను పురస్క రించుకుని మంగలి గడ్డ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను పువ్వులు,మామిడి ఆకుల తోరణాలతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్ర లక్మణు ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు.మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు,ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు మధు రాజేశ్వర శర్మ, మెట్టు రామ శర్మ, శ్రీపాద శర్మ సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మహిళలు ఒడి బియ్యాన్ని సమర్పించారు.ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెర్మైన బండారి సత్తెయ్య,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,అభివృది కమిటీ సభ్యులు,ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు,హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షుడు బాలాజీ బిజెపి పార్టీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి మాట్లాడుతూ..... మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉందని అన్నారు. ప్రపంచమంతా మోడీ వైపే చూస్తున్నారని, బిజెపి పాలనలో దేశం పురోగమిస్తుందన్నారు. ప్రజలంతా బిజెపి పాలనను కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అనంతరం బిజెపి నాయకులతో కలిసి మామిడిపల్లి సీతారాముల కళ్యాణం లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం,మండల ప్రధానకార్యదర్శి సురేష్ గౌడ్,శంకర్, పర్షరాములు,జింక వెంకటి,మహేష్,మోహన్, జితేందర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకను వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య ఆదివారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులయ్యారు. కళ్యాణ మూర్తులను సన్నాయి చెప్పులతో పల్లకిలో తీసుకెళ్తుండగా అడుగడుగునా భక్తులు నీరాజనాలు పలికారు. ఈ కళ్యాణ మహోత్సవంలో తలంబ్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అంతకుముందు ఈ వేడుకలలో మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య, బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గరిపల్లి దేవరాజు, ఉపాధ్యక్షుడు భూత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సామల హన్మయ్య, ప్రచార కార్యదర్శి వీటూరి సతీష్, కోశాధికారి నేరెళ్ల కృష్ణారి, గ్రామ పెద్దలు మాడుగుల మల్లేశం, గడ్డం దేవయ్య, దర్మనాల లింబాద్రి, భూత శ్రీనివాస్, బోయిని రవి, లక్ష్మణ్ ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్ష స్వాములు, మహిళలు, యువతీ యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదు..పర్శ హనుమాన్లు

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీలకు విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వే షన్లను సాధించే వరకు విశ్రమించేదే లేదని,పోరాడి సాధించు దేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు.సిరిసిల్ల బీసీ భవన్ లో బీసీల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు హాజరైనారు.ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ పెంచిన 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని, నాన్చివేత విధానాన్ని అవలంబిస్తే ఢిల్లీపై దండెత్తుదేనని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉధృతమైనదని,అన్ని రాజకీయ పార్టీలు బీసీ జపం చేస్తున్నాయని పర్శ హన్మాండ్లు అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అలా చేసుకొని పక్షంలో కేంద్రానికి,మోడీకి బీసీల ఉద్యమ రుచి చూపిస్తామని పర్శ హన్మాండ్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్,ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు కంచర్ల రాజు,నాయకులు నల్ల శ్రీకాంత్,బోయిన శ్రీనివాస్,బచ్చు ప్రసాద్,చొక్కి కైలాస్,సబ్బని వేణు, కోడం రవీందర్,దుబాల కొండయ్య,చిందం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రమనీయం అంగ రంగ వైభవంగా రాములోడి కళ్యాణం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని మల్యాల బండపల్లి గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాముల వారి కళ్యాణ మండపం వద్ద చందుర్తి హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు పులి సత్యం, బాసట్టి భాస్కర్ లు స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించగా గ్రామ పూజారి ఆయాచితుల పవన్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ పూజారులు వేదమంత్రాలను పటించగా హనుమాన్ దీక్ష పరులు, గ్రామ మహిళలు పూజలు నిర్వహించగా



స్వామివారి కళ్యాణం కనుల పండగగా జరిగింది, అనంతరం గ్రామ మహిళలు సీతారామ స్వాములకు ఓడి బియ్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. స్వామివారి కల్యాణానికి స్థానిక సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు కళ్యాణానికి కావలసిన పూలమాలలు పువ్వులు సమర్పించుకొన్నారు. అలాగే మండలంలోని మల్యాల గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణమును గ్రామస్తులు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. బండపల్లి గ్రామంలోని గుట్టపై కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం ఆయా గ్రామాల గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చందుర్తి లో జరిగిన మహెూత్సవంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, బిజెపి వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, ఏఎంసీ డైరెక్టర్లు కత్తి శంకర్, మర్రి కృష్ణ, హనుమాన్ దీక్ష గురు స్వాములు పోతరాజు మోహన్, బట్టు తిరుపతి,లింగాల నారాయణ,మార్త మల్లేశం, మరి రాజేశం, లింగాల శ్రీనివాస్, పిట్టల బాబు, ఈర్నం బాబు, చిర్రము మల్లేశం, లోలపు శేఖర్, నాయకులు తోట శ్రీనివాస్, చిలుక భూమేశం, నల్మాస్ రవీందర్ రెడ్డి, చిలుముల హన్మయ్యచారి, అవిరనేని సతీష్ రావు, ఓరుగంటి వెంకటేష్, ఫోన్ చెట్టి మధు, ఆయా గ్రామాల గ్రామస్తులు, మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తా....

## - శ్రీగాధలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

**సూర్య గంభీరావుపేట**

ప్రతి వ్యక్తికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఊరుకు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామంలోనీ బస్టాండ్ ఆవరణలో గ్రామస్తులతో కలిసి పర్శ హన్మాండ్లు హైమాస్ లైట్స్ ప్రారంభించారు. అదేవిధంగా బోరుబావు లను వేసేందుకు భూమి పూజ చేశారు. అనంతరం ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ అధినాయకత్వం నా మీద గౌరవంతో నేను మాట చెప్పితే వింటారని అందువలన గ్రామంలో ప్రతి కుటుంబానికి ప్రతి వ్యక్తికి ఈ మూడున్నర సంవత్సరాలలో తప్పకుండా మేలు జరుగుత



దన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో చేస్తానన్న పనులు చేయక ప్రజలతో బొంకి బొంకి దమ్ముకొచ్చిందన్నారు.తనకు అభివృద్ధి పనులకు నిధులు ఇస్తానని ,రాష్ట్రవ్యాప్త పదవి ఇస్తానని బిఆర్ఎస్ అధినాయకత్వం మోసం చేసిందన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతంలో కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసు కునేందుకు అవకాశం వచ్చిందని గత బిఆర్ఎస్ హయాంలో గత ఆరు సంవత్సరాలుగా ఇస్తానన్న రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కొత్త పెన్షన్స్ ఇవ్వలేదన్నారు.కొందరు ఇప్పుడే చెవిలో పువ్వులు పెట్టి మభ్యపెడుతున్నారని వాళ్లను నమ్ముకుంటే మొదటికే మోసం వస్తుందని నన్ను నమ్ముకుంటే ఎప్పటికీ మేలు జరుగుతుంద న్నారు.ఈ మూడున్నర సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని కావాల్సిన అన్ని అభివృద్ధి పనులు చేసి తీరుతానని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కత్తుల బాబు, మాజీ ఉపసర్పంచ్ ఆకారం కాశి ,ఏఎంసీ డైరెక్టర్ కల్వకుంట్ల లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల రాజు, నాయకులు వేముల శ్రీనివాస్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి బిజెపి కార్యకర్త ఇంటిపై పార్టీ జెండా ఎగిరింది.

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం రోజున పార్టీ జెండా గద్దెల వద్ద జెండా ఎగరవేసి ఆ పార్టీ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మొగిలి విజేందర్ మండల కేంద్రంలోని బిజెపి గద్దె వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి బిజెపి మండల శ్రేణులతో కలిసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని వాజ్పేయి, అద్వానీ, నరేంద్ర మోడీ లాంటి మహనీయులు పార్టీని దేశంలో నలుమూలల విస్తరింపజేసి ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరింపజేశారని నీతి నిబద్ధత క్రమశిక్షణ గల పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి అని అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో బిజెపి కార్యకర్తల ఇంటిపై పార్టీ జెండాను ఎగరవేసి బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు కార్యకర్తలు సంబరాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఫోన్ చెట్టి రాకేష్, చిర్రం తిరుపతి, బిజెపి మండల కార్యదర్శి పెరుక గంగాధర్, షిరిడి మల్లేశం, యువ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు చింతకుంట గంగాధర్, నాయకులు పత్తిపాక శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, మొత్కుపల్లి రాజశేఖర్, మహేందర్, గంగాధర్, చింతకుంట సత్యం, ముత్తయ్య, సత్తయ్య, రాజు, రమేష్, మెంగాని శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వికసిత్ భారత నిర్మాణమే బిజెపి లక్ష్యం

## - జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి

## - సిరిసిల్లలో ఘనంగా బిజెపి వ్యవస్థాపక దినోత్సవం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అన్ని రంగాలలో వికసిత్ భారత్ నిర్మాణ మే బిజెపి ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి అన్నారు. భార తీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బిజెపి కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి నేతృత్వ ంలో జెండా ఆవిష్కరించడంతో పాటు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ లో ఆడపు రవీందర్ ఆధ్వర్యంలో, శివనగర్ లో పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస ఆధ్వర్యంలో, టి ఆర్ నగర్ లో తవటం రాజలింగం ఆధ్వర్యంలో, కార్గిల్ లేక్ వద్ద మొగిలి రాజు ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరించా రు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీ ఎర్రం మహేష్,అల్లాడి రమేష్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చంటి మహేష్, ఎస్టి మోర్చా అధ్యక్షుడు కోనేటి సాయిల్, సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు శీలం రాజు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు శ్రీ నాగుల శ్రీనివాస్,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కర్నె హరిష్, మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బర్కం వెంకట లక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల వైశాలి తోపాటు సిరిసిల్ల పట్టణ నాయకులు,జిల్లా నాయకులు,భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గత 45 ఏళ్ల క్రితం జనసంగు నుంచి 1980 ఏప్రిల్ 6న శ్యాం ప్రసాద్ ముఖర్జీ దీన్ దయాల్ ఉపాధ్యాయ అటల్ బిహారి వాజ్ పేయి ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా అవతరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అరాచకాలకు దీటుగా సమాధానం చెప్తూ ఇద్దరు ఎంపీల తోటి ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు 500 పై చిలుకు ఎంపీ స్థానాలు గెలిచి దేశంలో అన్ని రాష్ట్రాల్లో విస్తరించిందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రతి రాష్ట్రంలో జెండా ఎగరవేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికార ంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ నాయకులు పత్తి స్వామి రాజ్ రాజు గౌడ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున చంద్రం సత్యనారాయణ నాగరాజ్ రమేష్ విగ్నేష్ గౌడ్ దేవేందర్ గౌడ్ సర్వోత్తమ్ తొట్ల మల్లేష్ యాదవ్ శ్రావణ్ యాదవ్ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, శాస్త్రినగర్ బూత్ అధ్యక్షులు బుసారపు సంపత్ ఆధ్వర్యంలో బిజెపి జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన బిజెపి, కార్యకర్తల సమక్షంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి భారతమాత చిత్ర పటానికి పూలమాల వేసి బిజెపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ 1980 లో ఆవిర్భవించిన బిజెపి అంచెలంచెలుగా ఎదుగుతూ నరేంద్రమోడీ న్యాయకత్వంలో మూడు సార్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని, తెలంగాణ యువత ఉత్సాహంగా బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. అయోధ్య అక్షింతలను అవమాన పరిచిన కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్, లంక శంకర్, కోట నాగేశ్వర్, వనజ, భాగ్యలక్ష్మి, నాగుల మల్యాల తిరుపతి, ఉషణ అన్వేష్, కామని రాజేంద్రప్రసాద్, బుర్ర సతీష్, గుంటి కుమార్, చిట్టవేని సదయ్య, గజభింకర్ పవన్, పల్లె తిరుపతి, కందునూరి కుమార్, ఎనగందుల సతీష్, గుడ్ల వెంకటేష్, వల్స సాయి కిరణ్, ఏళ్లంకీ రాజు, కాట్నపల్లి కిరణ్, దాసరి చందు, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు చేయూతనివ్వడం మహా పుణ్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనాధలకు చేయూతనివ్వడం మహా పుణ్యం అని ప్రముఖ వ్యాపారవేత్త పీట్ల గోపాల్ , హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం మాజీ ఎంపీపీ, శ్రీ ఆది వరాహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ ఇనగంటి ప్రేమలత జగన్నాథరావుల కుమారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇనగంటి రామారావు పుట్టినరోజు సందర్భంగా అమ్మ పరివార్ అనాధ ఆశ్రమంలో కేక్ కట్ చేసి చిన్నారులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే చిన్నార్లకు భోజనం పండ్లు అందించడం జరిగింది. ప్రతి ఒక్కరూ అనాధలను తమ వంతుగా ఆదుకోవాలని పుట్టినరోజు సందర్భంగా, పెళ్లి రోజు సందర్భంగా డబ్బును వృధా చేయకుండా అనాధలకు సహాయం చేస్తే ఎంతో పుణ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఇనగంటి రోహిత్ రావు, కమ్మగోని అనిల్, విజయ్, సయ్యద్ జాకీర్, చెన్నూరు అభిలాష్, డొంకెన విజయ్, కీర్తి సాయి, దయ్యాల రమేష్, తాటికొండ లింగాచారి, నల్లెల్లి ఈశ్వర్, విష్ణు, షఫీ, తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక లొంకకేసారం గ్రామం

## - హిందూ సంప్రదాయ పండుగలలో ముస్లింల సహకారం -గత ఆరు ఏళ్లుగా వైభవంగా రాములోరి కళ్యాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లొంకకేసారం గ్రామ నడిబొడ్డున నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. 10 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయంలో ఆరు సంవత్సరాల నుండి గ్రామస్తులు అందరూ కలిసి ప్రతి దైవ కార్యక్రమం సంతోషంగా, వైభవంగా జరుపుకుంటారు. మత సామరస్యానికి ప్రతీకగా లొంకకేసారం గ్రామం చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడిన తదుపరి ఏర్పడిన చిన్న నూతన గ్రామ పంచాయతీ మొదటి సర్పంచ్ గా ఎన్నికైన ముస్లిం మతానికి చెందిన ఎండి మంజూరు తో పాటు, ఇతర ముస్లిం గ్రామస్థులు ప్రతి హిందూ పండుగ, పూజలు, ఉత్సవాలలో లొంకకేసారం గ్రామ ప్రజలలో మమేకమై అన్ని



రకాలుగా సహకరిస్తుంటారు. యధావిధిగా ఈ సంవత్సరం కూడా జరిగే ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు గ్రామ ప్రజలందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమం ఖర్చులకు తమ వంతు శక్తికొలది ధన, వస్తు రూపేనా చందాలు పోగేసుకుని సంతోషంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా ఆలయ పూజారి కోవెల శ్రీనివాసాచార్యులు, అర్చకులు కంజర్ల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా, వేద మంత్ర ఉచ్చరణలతో వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించగా ఒజ్జ స్వర్ణలత-సురేష్ దంపతులు రాముని తల్లితండ్రులుగా, వీరవేని సౌందర్య-శ్రీనివాస్ దంపతులు సీతాదేవి తల్లితండ్రులుగా వ్యవహరిస్తూ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ వేదిక ముందు కూర్చుండి ఆలయ కమిటీ సేవకులు అందించిన రామరసం సేవిస్తూ కళ్యాణం అయ్యేంతవరకు భక్తిశ్రద్ధలతో తిలకించి, కళ్యాణం అనంతరం స్వామివార్లను దర్శనం చేసుకుని కట్నకానుకలు సమర్పించుకొని, అక్షింతలు తీసుకొని, ప్రసాద భోజనాలు స్వీకరించారు.

## గ్రూప్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరించిన శ్రీ వైద్య ఫౌండేషన్

**సూర్య, మంథని**



గ్రూప్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతానికి చెందిన విజేతలను శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ బుద్ధర్తి సతీష్ కుమార్ ఆదివారం ఘనంగా సత్కరించారు.మంథని మండలం ఖాన్ సాయిపేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు, మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు, ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ గ్రూప్ 2 లో రాష్ట్ర వ్యాప్తంగా 143 ర్యాంక్ సాధించడం భవిష్యత్తుకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక పటేల్ ఐ కేర్ ఆస్పత్రి ఆవరణలో ప్రతిభావంతులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఇదే క్రమంలో జక్కుల అరుణ్ కుమార్ తల్లిదండ్రులు లక్ష్మీ నారాయణ, మల్లీశ్వరి కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్ తో పాటు డాక్టర్ ఓర్సా రాజా, కుడుదుల రంజిత్ పటేల్, కుడుదుల సంతోష్, భీముని బాపు గౌడ్, పుప్పాల సతీష్, మెడగొని వెంకటేష్ గౌడ్, తాటి అజయ్, నార్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 8వ కాలనీలో 17%ఽ%18 డివిజన్ లో బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్స్ పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సులువ లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని శరవేగంగా అభివృద్ధి బాటలో నడిపిస్తూ ఆర్థిక రంగంలో ప్రపంచ స్థాయిలో మూడవ స్థానానికి తీసుకుపోతున్నారని దేశ యువతలో నైపుణ్యాన్ని శాస్త్రీయతను పెంచుతు దేశాన్ని విశ్వగురుగా మార్చడంలో అహర్నిశలు పనిచేస్తు దేశాన్ని పట్టిపీడిస్తున్న అనేక ప్రధాన సమస్యలను ఆర్టికల్ 370 గానీ సిఏఏ గాని, వాక్ఫ్ బిల్లు గాని, త్రిపుల్ తలాక్ గాని అయోధ్యశ్రీ రామ మందిరం నిర్మాణం లాంటి వాటిని సాహసోపేత నిర్ణయాలతో పరిష్కరించబడింది అన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపుకి ప్రతీ కార్యకర్త పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ముకిరి రాజు మారేపెల్లి శ్రీనివాస్,ఆకుల శశి కుమార్, గోపగాని నవీన్,అనిల్ కుమార్,లింగం నాయక్,జంజర్ల శ్రీనివాస్,ఆకుల కుమార్, అంకం కుమార్,దూడపాక కుమార్,పోట్ల శశాంక్, బాధే క్రాంతి, లక్ష్మీనారాయణ,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## లద్నాపూర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ , రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం రాంచందర్ రావు సహకారంతో సోమవారం రోజున ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు లద్నాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును. అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్ కి 15 నుండి 20వేల రూపాయలు ఖర్చు అవుతుంది కానీ పేద వారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆస్పత్రి వారి సహకాం౦తో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగు తుంది. కావున రామగిరి మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ, కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు మరియు రక్త పరీక్షల నిమిత్తం రూ.220/- తెచ్చుకో గలరని కోరారు. మరిన్ని వివరాలకు గంట వెంకటరమణారెడ్డి 9849655990, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ 9014255745 లను సంప్రదించాలని తెలిపారు.

## రాములవారి కల్యాణమహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య, ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీరాములవారి కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు నంది మేడారం ఫ్యాక్స్ ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి ని మాజీ సర్పంచ్ పుస్కూరు జితేందర్ రావు, మాజీ జడ్పిటిసి పుష్కూరు పద్మజ శాలువాలతో సన్మానిచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ నాయకులు, పుసకూరు రామారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి మిట్ట తిరుపతి వెల్గటూరు మాజీ ఏ ఎంసీ ఛైర్మెన్ ఏలేటి క్రిష్ణా రెడ్డి సమంతుల రాజమల్లు నాదేం శ్రీనివాస్ దేవి వంశీ ఆవుల శ్రీనివాస్ ఆవుల వేణు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా బీ జే పీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**సూర్య, ఎలిగేడు**



భారతీయ జనతా పార్టీ (బి జె పి ) 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను ఆదివారం ఎలిగేడు, సుల్తాన్ పూర్,బురహాన్ మియాపేట,ధూళికట్ట ముప్పిరి తోట గ్రామాల్లో బీ జే పీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీ జెండాల ను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కమిటీ కన్వీనర్ గాదె రంజిత్ రెడ్డి, జిల్లా కొ కన్వీనర్ గర్రెపల్లి నారాయణ స్వామి, నాయకులు గుజ్జుల మల్లారెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, గంగయ్య, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్, పర్శరాం గౌడ్, ఎర్రోళ్ల మల్లేశం, కిరణ్, అఖిల్, గోపు సురేందర్ రెడ్డి, కొక్కిరాల దామోదర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల ఎదురుకోళ్లు.

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ లో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం సీతారాముల కల్యాణ ోత్సవంలో భాగంగా శ్రీరామచంద్రుడు జానకి దేవి ఉత్సవమూర్తులకు వైభవంగా ఎదురు కోళ్లు నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుండి రామాలయం వరకు భక్తుల భజనలు, మహిళల కోలాటాలు, మంగళ వాయిద్యాల మధ్య సీతారాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో మోస్తూ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు, హనుమాన్ భక్తులు కన్నుల పండువగా తిలకించి రామనామ స్మరణతో తన్మయత్వంతో పులకించిపోయారు. ఈ కార్యక్రవ ానికి హనుమాన్ భక్తులు వందకు పైగా ఉన్నారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ స్రవంతి -మోహన్ రావు, మాజీ ఉపసర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్, వెంకటేశ్వరరావు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



శ్రీరామనవమి సందర్భంగా 8వ కాలనీ లో విశ్వహిందూ పరిషత్ బజరగ్దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది స్థానిక శివాలయం 8కాలనీ పురవీధుల గుండా హనుమాన్ టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహి ంచట%శ్%జరిగింద ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగదల్, బీజేపీ, నాయకులు దావా రాజిరెడ్డి, ముత్యాల బాలయ్య, మూకిరి రాజు, ఆకుల శశి కుమార్, మారేపల్లి శ్రీనివాస్,అనిల్ కుమార్,బాదే క్రాంతి,చెన్నూరి రమేష్, దూడపాక కుమార్,అంకం కుమార్,ఆకుల కుమార్,ఆది శ్రీనివాస్,జంజర్ల శ్రీనివాస్, లింగం నాయక్ ,రామంచ శ్రవణ్, శివాజీ, సంతోష్,పోట్ల శశాంక్, విక్కీ,నాగుల మల్యాల రాజమోగిలి,వెంకటస్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## శ్రీ వాణీ విద్యానికేతన్ పాఠశాల ఘనంగా గ్రాడ్యుయేషన్ వార్షికోత్సవ వేడుకలు.

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**

శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాల గ్రాడ్యుయేషన్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు శనివారం రాత్రి సి ఈ ఆర్ క్లబ్బులో నిర్వహించిన ఈ వేడుకలకు ఆర్ జి 2 ఎస్ ఓ టు జి ఎం రాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజల చేసి మాట్లాడుతూ 1986 పాఠశాల స్థాపించబడి 40 స సం పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. పాఠశాల స్థాపించి ఇన్ని సంవత్సరాల నుండి విద్యార్థులను మేధావులుగా తయారుచేసిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు విద్యార్థులు మంచి ఉరవడిని నేర్చుకొని విద్యలో మంచిగా రాణించి ప్రయోజకులు కావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు అనంతరం ఎల్కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను పంపిణీ చేశారు వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు తల్లిదండ్రులను చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మండల రామగిరి విద్యాదికారి . కొమరయ్య పాఠశాల వ్యవస్థాపకులు కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, హెచ్ఎం మానస, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కమనీయం రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం

## - పల్లకి సేవలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

వేద మంత్రోత్సవాల నడుమ...మంగళ వాయిద్యాల మధ్య..మేళా తాళాల నడుమ జై శ్రీ రామ్..జై జై శ్రీ రామ్,రామ భక్త జానకి,జై బోలో హనుమాన్ కి అంటూ భక్తుల భగవాన్ నామ స్మరణ మధ్య వధూవరుల ఎదుర్కొల్లు..ముత్యాల తలంబ్రాలు..పట్టు వస్త్రాలు,పుస్తేలు,మట్టేలు సమర్పించి,రఘువంశ రామయ్య,సుగుణాల సీతమ్మ కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది.శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం,మండలంలోని అయోధ్య,తాట్లవాయి, బోర్నపెల్లి, ఇటిక్యాల్, భూపతిపూర్,రామాజీపేట,గ్రామ రామాలయంలో వేద పండితుల మంత్రోత్సవాలు,మంగళ వాయిద్యాల మధ్య సీతారాముల కల్యాణం కమనీయంగా రమణీయంగా నిర్వహించారు. అనంతరం సీతా రాముల ఉత్సవ మూర్తులను గ్రామాల పురవీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శన



భాగ్యం కల్పించారుడిప్యూటీ తహశీల్దార్ గణేష్ దంపతులు ప్రభుత్వం తరపున శ్రీ కోదండ సీతరామచంద్ర స్వామీ వారికి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు,పూస్తేలు,మట్టేలు సమర్పించారు. రాయికల్ పట్టణంలోని హనుమాన్ ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉత్సవమూర్తుల పల్లకిని భుజాలపై మోసి ఊరేగింపుగా తరలివచ్చారు.మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఆలయాల్లో జరిగిన సీతారామ కల్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తులు వీక్షించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,రామాజి పేట్ రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, మండల యూత్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,మాజీ సర్పంచ్లు ఎద్దండి భూమ రెడ్డి,జీవన్ రెడ్డి,మహేష్,వాసరి రవి,మోహన్, గంగారెడ్డి,చంద్ర శేఖర్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,భూమా గౌడ్,కోల రవి,వాసం దిలీప్,ఆనందం,గోపాల్, కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,రాజేష్, అశోక్,రాజీవ్,జక్కుల రవి,రవి,కట్ల నర్సయ్య, మోహన్ రెడ్డి,హరీష్ రావు,సుదీర్, నాయకులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఒక గొప్ప రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీ

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దేశంలోనే ఒక గొప్ప రాజకీయ పార్టీగా బీజేపీ దిన దిన అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం కార్యాలయం కమల నిలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1952లో భారతీయ జన సంఘంగా స్థాపించబడిన పార్టీ 1980లో అద్వానీ, అటల్ బిహారీ వాజ్పేయి



నేతృత్వంలో భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకోవడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ రూపుదిద్దుతుందన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ ఒక వటవృక్షంగా తన వేర్లను విస్తరించుకుంటూ భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దురిశెట్టి మమత, మ్యాకల లక్ష్మి, బద్దెల గంగరాజం, పవన్ సింగ్,అబ్బడి సోమేశ్వర్, కశేటి తిరుపతి, మహేష్,బాపురపు శేఖర్, మల్లారెడ్డి,సింగం పద్మ, పిండేరు భాను ప్రియ, గడ్డల లక్ష్మి, సోమ లక్ష్మి, కడార్ల లావణ్య, మామిడాల కవిత రాజగోపాల్, వంశీ, నారాయణ, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలే కారణం

## - బిజెపి నాయకులు డాక్టర్ రఘు

**సూర్య మెట్పల్లి**

భారతీయ జనతా పార్టీ దేశంలోనే కాకుండా ప్రపంచ లో అతి పెద్ద పార్టీగా ఎదగడానికి కార్యకర్తల కృషి కారణమవుతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. ఆదివారం బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పట్టణంలోని కార్యాలయం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రఘు జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. ఒకప్పుడు 2 సీట్లతో ప్రారంభమైన బీజేపీ విజయం ఇప్పుడు ప్రపంచ దేశాలను శాసించే స్థాయికి ఎదిగిందని దానికి కారణం ప్రతి



కార్యకర్త సంకల్ప దీక్ష తో పనిచేయడమే అన్నారు. దేశంలో బీజేపీ పార్టీ అన్ని రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో విజయాల దిశగా దుసుకువెళుతుందని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 2047 సంవత్సరం వరకు వికషిత్ భరత్ కల సాకారం కాబోతుంది అని అన్నారు. పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, చింతల శ్రీకర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ధోనికేల నవీన్, ఇల్లెందుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చెట్లపెల్లి మీన, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, సోమిరెడ్డి సునీత, సీనియర్ నాయకులు కొల్లెపు శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, మోర్తాడ్ దేవ రాజం, అంబల జగన్, సత్యనారాయణ గౌడ్, సుంకేట విజయ్, బొడ్ల నగేష్, కొయ్యల లక్ష్మణ్, కలిగోట శ్రీకాంత్, రమేష్ యాదవ్, జెట్టి రూపేష్, సుంకే అశోక్, మర్రి నందకిషోర్, అరిగేల రాకేష్ పాల్గొన్నారు.

# కన్నులపండువగా సీతారాముల కళ్యాణం

**సూర్య మల్లాపూర్**

శ్రీరామ నవమి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణ మహోత్సవ ముహూర్త సమయానికి ఉత్సవమూర్తులను కళ్యాణ మండపానికి తీసుకొచ్చి మంగళ వాయిద్యాల నడుమ, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజలు జరిపారు. మండలంలోని పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేలాది మంది భక్తుల రామ నామ స్మరణతో ఆలయం మార్మోగింది. భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. గోదావరి తీరాన ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కమనీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణంలోని మాతృశ్రీ మెటర్నటి, పిల్లల మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం పాపన్న నాగయ్య, డా. పాపన్న భారతి రాణి, డా. పాపన్న



రాజుకుమార్, వాల్గొండా గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎస్పి అశోక్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు ఆంజనేయు స్వామి వారిని ఆదివారం జగిత్యాల ఎస్పి అశోక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, సీఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్, సునీల్ కుమార్, హర హరినాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**సూర్య మల్లాపూర్**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు మండల కేంద్రం లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ, బూత్ అధ్యక్షులు ఇల్లెందుల మనోజ్ కుమార్, కోల రాజేందర్, ఎర్ర రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జి మొరపు జలపతి, ముస్కెరి సంతోష్ పాల్గొన్నారు.

# జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ విజయవంతం చేయండి

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో నేడు నిర్వహించే జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఉదయం 8 గంటలకు కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి పాల్గొనే ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రెచేపల్లిలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఎడ్ల బొమ్మ విగ్రహం దాకా పాదయాత్ర జరుగును కావున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి వేద మంత్రోచ్చారణ మధ్య కల్యాణ వేడుకలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. అలాగే సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు రేచపల్లి జగన్నాథ ఆలయంలో, బట్ట పెల్లి సీతారాముల ఆలయంలో, రంగ పేట లో శ్రీరామనవమి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి రంగపేట గ్రామంలో కళ్యాణ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేచపల్లి గ్రామంలో జగన్నాథ స్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకలలో గ్రామానికి చెందిన విబ్జోర్ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో హనుమాన్ దీక్ష పరులు గ్రామ శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ స్వామివారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి అనూష, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్ర రెడ్డి, ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, బేర మహేష్, గురు స్వామి గంగాధర్, భూక్య సుందర్, సాంబారు గంగాధర్ ధర్మానికి తండ మాజీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్, మ్యాకల శేఖర్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నేటి యువత చేతిలో అరచేతిలో అంతర్జాలం

## - కాలాన్ని వృధా చేసుకుంటున్న యువత
## - ముదిరాజ్ ఆధ్వర్యంలో పాండ కథ కళాకారుల ఆటలు

**సూర్య మల్యాల**

మల్యాల మండలం తక్కల్లపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాండ కథ కళాకారులు పురాణ గాథలపై కథలు ఆటలు తమ విన్యాసాల రూపంలో ఆదివారం పురాణ కథలపై తమ విన్యాసాలను నైపుణ్యతను ఎంతో చక్కగా ప్రదర్శిస్తూ గ్రామ ప్రజలకు అవగాహన చేస్తూ ఎంతో ఆకట్టుకుంటున్నారు.. ముదిరాజ్ కులస్తులు ఐదు సంవత్సరాలు ఒకసారి ఈ కళాకారులచే ఆటలు విన్యాసాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శిస్తూ గ్రామ ప్రజలను ఆకట్టుకుంటున్నారు.. నేటి సమాజం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిన వృటికీ నేటికీ కళాకారుల పాత్ర మాత్రం సమాజం మరువలేనిది. దేవతల పురాతన కథలు చరిత్ర పుటలు వంటి అంశాలపై కళాకారుల ఆటలు పాటలు తమ విన్యాసాలతో గ్రామాలలో ప్రజలకు సవివరంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించడం గొప్పతనం కళాకారులకే



చెందుతుంది.. ఎందుకంటే నేటి సమాజంలో యువత మహిళలు విద్యార్థులు చిన్నారులు క్షణం సమయం దొరికిందంటే చాలు "అరచేతిలో అంతర్జాలం "అన్న రీతిలో యూట్యూబ్ ఫేస్బుక్ ట్విట్టర్ ఇలా చెప్పుకుంటూ పోతే సాంకేతికంగా సెర్చ్ చేస్తూ తమ విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు.. నేటి యువతరం సెల్ఫోనే తమ జీవితం అంటూ తమ నూరేళ్ల నిండు కాలాన్ని బెట్టింగుల పేరుతో వృధా చేస్తూ చెడు విషయాలపై ఎక్కువ దృష్టి పెడుతూ తమ నిండు నూరేళ్ల జీవితాన్ని ఆత్మహత్యల రూపంలో వినాశనం చేసుకుంటున్నారు. దీంతో కన్న తల్లిదండ్రులకు కడుపు కడుపులో మిగిల్చి"పోతున్నారు". శాస్త్ర సాంకేతిక రంగం ఎంత అభివృద్ధి చెందిన గ్రామీణ ప్రాంతాలలో పల్లె వాతావరణం పల్లెల్లో ఉండే సంస్కృతి సాంప్రదాయాల వంటి విషయాలపై నేటి యువత మహిళలు విద్యార్థులు దృష్టి పెట్టి నాటి కళాకారులు ప్రదర్శిస్తున్న నాటకాలు విన్యాసాలను విని ఆచరణలో అమలు పరిస్తే తమ జీవితంలో మంచిని ఎక్కువ గ్రహించి సమాజానికి సేవ చేసే భాగ్యం చేకూరుతుంది. పరిగెత్తుతున్న కాలంతో నేటి యువతి యువకులు చెడు వ్యసనాలకు కాకుండా సమాజానికి తమకు తోచిన విధంగా ఏదో ఒక సేవ చేసి యువత శభాష్ అనిపించుకోవాలి. నేటి సమాజంలో అంతరించిపోతున్న కళాకారుల ఆటపాటలను కూడా నేటి యువత ఉత్తేజపరిచి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి తోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కళాకారులపై చిన్నచూపు చూడకుండా వారి అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుకుందాం.

# శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం

## - జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్

**సూర్య,రాయికల్1**

ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావసంత సురేష్ అన్నారు.శ్రీరామ నవమిని పురస్కరించుకొని రాయికల్ మండలంలోని అయోధ్య, రామాజీ పేట, అల్లీపూర్, సింగర్ రావుపేట్ గ్రామాల్లోని రామాలయం, హనుమాన్ దేవాలయం,రాయికల్ పట్టణంలోని హనుమాన్ ఆలయాలను జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు,రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదనీ, అబద్ధం ఆడలేదనీ,ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని అన్నారు.ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు




ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, జగిత్యాల, అల్లీపూర్ సింగిల్ విండో చైర్మన్లు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,రాజలింగం యాదవ్, మండల, పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ మారం పెల్లి రాణి సాయి కుమార్,మహిళ విభాగం అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు,మాజీ సర్పంచులు దన్నపునేని రాంచందర్ రావు,ఎద్దుల జీవన్ రెడ్డి,కైరి ముత్తయ్య,వాసరి రవి,బెజ్జంకి రమాదేవి మోహన్, బత్తుల దేవయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు మోర విజయలక్ష్మీ వెంకటేశర్లు,స్కాతం సాయి రెడ్డి, మాజీ ఉప సర్పంచులు తిరుపతి రావు,హరిష్ రావు,మాజీ కౌన్సిలర్లు శ్రీరాముల సువర్ణ సత్యానారాయణ, మండల సమన్వయ సభ్యులు కంటే గంగారాం, నాయకులు మహేష్ కమాల కర్ రావు,రమాపతి రావు,అనుమల్ల మహేష్, ఎనుగండి రవి,సత్యం గౌడ్, కోల రాజు,మాటేటి అజయ్ కుమార్,ప్రశాంత్, జలపతి రెడ్డి, రవి గౌడ్,నరేష్,వెంకటి,అశోక్, చంద్రయ్య,నాగేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,నందగిరి రవి,లెంక్కల సత్యం,కారోబార్ శంకర్,రామపతి రావు,సత్యం గౌడ్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

## - కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పులకించిన భక్త జనం - రామనామ స్మరణంతో మారు మ్రోగిన దేవాలయాలు

**సూర్య, ఎండపల్లి**

అయోధ్య శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు మండలం వ్యాప్తంగా పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలో ఉండేడా, మారేడుపల్లి, పాత గూడూర్, రాజారాం పల్లి, కొండాపూర్, కొత్తపేట, గుల్లకోట, ఎండపల్లి, గ్రామాలలో వైభవంగా,ప్రముఖ వేద పండితుల ఆధ్వర్యంలో అభిజిత్ లగ్న ముహూర్తాన సీతారాముల కళ్యాణం నిర్వహించగా భక్తులు కళ్యాణాన్ని చూసి పునీతులయ్యారు.మండలంలోని ఉండేడ గ్రామంలో ఆలయ పూజారి ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో, సీతారాముల కళ్యాణం ఆంజనేయ స్వామి మాల భక్తులు, గ్రామస్తుల కోలాహలం మధ్య ఎదుర్కోలు వేడుకలు నిర్వహించి సీతా



రాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు భక్తజనం మధ్యలో జై శ్రీరామ్ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది, సంగీత వాయిద్యాల మధ్య శోభ యాత్ర భక్తులను ఆకట్టుకుంది, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం శనివారం వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.భక్తులు తనివి తీర చూసి తరించారు,అనంతరం భక్తులకు నిర్వాహకులు,ఆలయ కమిటీ సభ్యులు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు,కాగా సీతారాముల కళ్యాణ మహోత్సవం చూడడానికి వచ్చిన పరిసర ప్రాంత భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి,సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించిన వేలాది మంది భక్తులు భక్తిపారవశ్యంలో మునిగి తేలారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు,అనంతరం సాయంత్రం శోభా యాత్ర ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, మల్యాల**

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సందర్భంగా మండలంలోని తాటిపల్లి మల్యాల ఆయా గ్రామాల్లోని బిజెపి నాయకులు ఆదివారం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, బిజెపి సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బొట్ల ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణం... కమనీయం

**సూర్య పెగడపల్లి**



అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం కమనీయంగా వైభవంగా మండలంలోని బతికపల్లి, నామాపూర్,అయితుపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో భక్తజన సమూహం నడుమ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. బతికేపల్లి గ్రామంలో భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ అర్చకులు నాగరాజు శ్రీనివాస చార్య, మధుసూదన చార్య,మహేంద్ర చార్య,మధుకర్ చార్య అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వాముల సంకీర్తనలచే పట్టు వస్త్రాలు, తలంబ్రాలు ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి అంకురారోపణ, ధ్వజారోహణ, జై శ్రీరామ్,రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్కి అనే భక్తుల నినాదాల మధ్య వేద మంత్రాల సాక్షిగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. హనుమాన్ దీక్ష స్వాములచే గ్రామంలో శుభ యాత్ర నిర్వహించారు.ఈ కళ్యాణ వేడుకలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ,కార్యవర్గ సభ్యులు నల్ల మహేష్,తుమ్మ సత్తయ్య,కొమకుల రమేష్, హనుమాన్ దీక్షా స్వాములు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రాములోరి కళ్యాణం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా రాములోరి కళ్యాణంను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. సీత రాముల కళ్యాణ మహోత్సవంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణంను తిలకించి పూజలు నిర్వహించారు. తక్కల్లపల్లి గ్రామంలో శ్రీరాముల వారిని వీదుల వెంట ఊరేగించగా, అంబారిపేట, కథలాపూర్ లో భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. భూషణ్ రావు పేటలో మామిడి పెల్లి శేఖర్ రెడ్డి దంపతులు సీత రాముల జాతర ఉత్సవంలో అన్న దాన కార్యక్రమానికి మూడు క్వింటల్ల బియ్యం ను స్వామివారికి సమర్పించుకున్నారు. అంతకు ముందు మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి సీత రాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# రాములోరి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ సాయిరామ నది తీరాన గల శ్రీ సాయి రామ దేవాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు పాల్గొని శ్రీ సీతారామ చంద్ర ప్రభువును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారామ చంద్ర ప్రభు కళ్యాణ మహోత్సవానికి సంబంధించి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు ఆడెపు మధు,ఎంబేరి నాగభూషణం,ఎంబేరి సత్యనారాయణ,గుర్రాల ప్రవీణ్,అయిండ్ల గణేష్,ఎతిరాజం నర్సయ్య,నేతి శ్రీనివాస్,చిలువేరి విజయ్, జక్కుల ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు,మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య మంథని**



మంథని మండలం బట్టుపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మ వాడకు చెందిన గడి రవి (45) కూలి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై బట్టుపల్లికి వెళ్లి వస్తుండగా కారు ఢీకొని తీవ్ర గాయాలు కాగా మంథని ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.భార్య గడి రజిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

## - శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య, మంథని**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శుక్లపక్షం నవమి తిథి అయిన ఆదివారం రోజున లోకకళ్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ వేడుకలకు తిలకిడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ వేడుకలను చూసి పునీతులయ్యారు. మంథని నియోజకవర్గ పరిధి లోని అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. సీతరామల కళ్యాణం చైత్రశుద్ధ నవమి సందర్భంగా నిర్వహించే కల్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ముహూర్త సమయానికి ప్రారంభమయ్యే కళ్యాణ వేడుకలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



స్వామి వారికి విశేషంగా నిత్యపూజలు, అభిషేకం, అర్చనలు, హారతి, మంత్రపుష్పం తో ప్రారంభమై ఉదయం 9-30 నుండి కళ్యాణ వేదికపై శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు నిర్వహించారు. మంథని పట్టణంలోని గోదావరి నది తీరంలో గల శ్రీ కోదండ రామాలయంలో, అయ్యప్ప స్వామి ఆలయంలో, శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో, శ్రీరామ నగర్ లోని రామాలయంలో, ఖమ్మంపెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామాలయంలో, ఎగ్లాస్పూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీను బాబు పాల్గొని, మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆనందంగా జీవించాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం వచ్చిన భక్తులకు పానకం, వడపప్పు మహాప్రసాదంగా అందజేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.



# అంబరాన్నంటిన "నవమి" సంబరాలు...

**సూర్య, పాలకుర్తి**

మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం జరిగిన శ్రీరామనవమి సంబరాలు అంబరాన్ని అంటాయి. పలు గ్రామాలలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా కోలాహలంగా జరిగాయి. ఆయా ఆలయాల ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సీతారాముల కళ్యాణ వేడుకలకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణోత్సవ తంతును వీక్షించారు. తమ సొంత ఇంట్లో పండుగ, కార్యక్రమాన్ని ఎంత శ్రద్ధతో దీక్షతో నిర్వహిస్తారో అదే భక్తిశ్రద్ధలతో స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు అన్ని గ్రామాల్లో జరిగాయి. కళ్యాణ మహోత్సవ అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం



చారు. ప్రధానంగా బసంత నగర్ కోదండ రామాలయంలో జరిగిన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి కళ్యాణం విజయవంతం కొరకు పలువురు దాతలు వేలాదిగా తమ విరాళాలను ఇచ్చారు. వీటికి తోడు అల్ట్రాటెక్ యాజమాన్యం సహకారాలతో స్వామివారి కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. కె ఎఫ్ టి యాజమాన్యం అన్నదాన కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించింది. బసంత నగర్‌లో జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు దంపతులు హాజరయ్యారు వీరితోపాటు అల్ట్రాటెక్ యాజమాన్యానికి సంబంధించిన అధికారులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ వర్క్స్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి దంపతులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కన్నాల శాల పల్లె ఈసాల తక్కలపల్లి పాలకుర్తి కొత్తపల్లి పుట్నూర్ తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి.

# అంగరంగ వైభవంగా "ఎస్ పి వి అభినందన్" వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని సాయి ప్రగతి విద్యానికేతన్ (ఎస్ పి వి కిడ్జ్ కాన్వెంట్)లో అభినందన్-2025 వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అతిథులు మాట్లా డుతూ ఇంత మారుమూల గ్రామంలో కార్పొరేట్ తరహాలో విద్యను అన్ని హంగులతో అతి తక్కువ ఫీజులకు అందిస్తున్నందుకు ఈ పాఠశాల మేనే జ్మెంట్‌ను అభినందించారు. అదే విధంగా సాయి ప్రగతి విద్యానికేతన్ ఫౌండర్ అయిన శ్రీ ముత్తే చంద్రమౌళి ని "విద్య విశిష్ట రత్న" పేరుతో కార్యక్రమ అతిథులతో పాటు వారి పూర్వ విద్యార్థిని, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మా నించడం జరిగింది. సన్మాన గ్రహీత మాట్లా డుతూ తన 36 ఏండ్ల




ఉపాధ్యాయ వృత్తి లో ఎందరో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్ది, ఇప్పుడు వారిని ఉన్నత స్థానాలలో చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని, తన జీవన ప్రయాణంలో సంపాదించుకున్న ఆస్తులు వీరేనని తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో పనిచేస్తున్న నవీన అనే ఉపాధ్యాయిని వారి భర్త నరేష్‌ను కోల్పోవడం జరిగింది. అట్టి నవీన ఉపాధ్యాయునికి వారి పిల్లలకు మనోధైర్యం కల్పిస్తూ పాఠశాల ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులు మరియు మేనేజ్మెంట్ వారు అందరూ కలిసి వారికి రూ.40,000/-లు ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందు పట్ల తిరుపతి రెడ్డి, ట్రస్మా రాష్ట్ర సెక్రటరీ అరకాల రామ చంద్రరెడ్డి, రామగిరి మండల విద్యాధికారి ఏ.కొంరయ్య, సాయి ప్రగతి విద్యానికేతన్ ఫౌండర్ ముత్తె చంద్రమౌళి, ట్రస్మా పెద్దపల్లి జిల్లా నాయకులు అంజా రెడ్డి, ట్రస్మా రామగుండం నాయకులు సమ్మారావు, శ్రీనివాస్ రెడ్డి, సాయి రాం గార్డెన్స్ అధినేత ఐలి మధు, కృష్ణవేణి వికాస్ కళాశాల అధినేత రవి కుమార్, ప్రధానో పాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్ రంజిత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు, విద్యార్థిని, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి

# ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ :**

రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా పెరుమాండ్ల ప్రసాద్, వైస్ చైర్మన్ గా బిసగోని శ్రీధర్, కోశాధికారి గా ఉడుత ముకుందం, సభ్యులుగా సిద్ధం మురళి, ఇజ్జగిరి రాజు, సిద్ధం రాకేష్, గాజుల భూమయ్య,



బండి శ్రీనివాస్, ఆడెపు వైకుంఠం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పెళ్లికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన హెల్పింగ్ హాండ్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన పేద అమ్మాయి పెళ్లికి రూ.10016/- ఆర్థిక సహాయాన్ని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ వారు ఆదివారం అందజేశారు. మాజీ ఎంపీపీ మాజీ శ్రీ ఆది వరాహ స్వామి ఆలయ చైర్మన్ తనయుడు ఇనగంటి రామారావు పుట్టినరోజు సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, ఆసం శ్రీకాంత్, తదితరులు ఈ నెల 10న జరిగే వివాహానికి తమ వంతుగా ఆర్థిక సాయం ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్‌ల చేతుల మీదుగా అందజేశారు. తమకు ఈ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల పాలు ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఇనగంటి రోహిత్ రావు, మేడగొని విజయ్, సయ్యద్ జాకీర్, చెన్నూరి అభిలాష్, డొంకెన విజయ్, పిట్టల తిరుపతి, కమ్మగొని అనిల్, ప్రశాంత్, లింగాచారి, కీర్తి సాయి, రమేష్, ఈశ్వర్, విష్ణు, షఫీ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్న యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలో రామన్న యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీపీ మాజీ ఆదివరాహస్వామి దేవాలయ చైర్మన్ తనయుడు ఇనగంటి రామారావు (రామన్న) యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను మెరుగు కుమార్, జంగపల్లి రవి మేడగోని విజయ్, ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. మొత్తం కమాన్ పూర్ మండలంలోని 10 జట్లు ఇందులో పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్ గేయల్ వర్సెస్ ఐకెపి జూనియర్స్ జరగగా ఐ కెవి జూనియర్స్ ఘనవిజయం సాధించారు.ఇందులో ఫైనల్ విజేతకు రూ.5016/-, రన్నర్ అప్‌కు రూ.2016/- రామన్న చేతుల మీదుగా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మెడగొని సాయి, గోశిక వరప్రసాద్, గుంజ పడుగు నరేష్, జంగపల్లి సంతు, చిన్నోజు చందు, కమ్మగొని అనిల్, జంగిపల్లి శ్రీకాంత్,రోహిత్ రావ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం

**సూర్య, ఓదెల**

మండలంలోని కొలనూర్,పొత్కపల్లి, గోపరపల్లితో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రోజు ఘనంగా సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించారు. మండలంలోని గుంపుల గ్రామంలో మానేరు ఒడ్డున గల శ్రీ రామ భద్ర ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పండితుల వేదమంత్రాలతో స్వామీ వారిని కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కల్యణాన్ని తిలకించారు. హనుమాన్ భక్తుల రామనామ స్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులకు అన్నదానంతో పాటు కొంతమంది యువకులు సొంత ఖర్చుతో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమానికి పొత్కపల్లి ఎస్సై రమేష్ కుటుంబ సమేతగా హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

## ఇద్దరికీ చూపు ప్రసాదించిన నేత్రదాత, మైసయ్య.

**సూర్య, ఓదెల**

ఓదెల మండలం కొమిర గ్రామానికి చెందిన రాచర్ల మైసయ్య ఆదివారం రోజు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరు అందులకు చూపు ప్రసాదించవచ్చునని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించ డంతో మృతుడు మైసయ్య నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా నేత్రదానం చేయడానికి అంగీకారం కలిపి ముందుకు వచ్చిన మృతుని కుమారులు రాజు, సతీష్, కోడలు రమ, కూతుర్లు లావణ్య,మమత,అల్లుడు నారాయణ, సుదర్శన్‌లను సదాశయ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అభినందించారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. సెంటినరీ కాలనీ లోని శ్రీ కోదండరామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని రత్నాపూర్, కలవచర్ల, పన్నూర్, నాగేపల్లి, బేగంపేట, రామయ్యపల్లి, లద్నాపూర్, సుందిళ్ల, తదితర గ్రామాలలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారామల కళ్యాణ మహోత్సవం

## -భక్తులతో కిటకిటలాడిన శ్రీ సీతారాముల కళ్యాణ మండపాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం లో ఆదివారం రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శుక్లపక్షం నవమి తిథి అయిన ఆదివారం రోజున లోకకళ్యాణార్థం శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ వేడుకలకు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ వేడుకలను చూసి పునీతులయ్యారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఈ ఆలయ వేడుకలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణం చైత్రశుద్ధ నవమి సందర్భంగా నిర్వహించే కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ముహూర్త సమయానికి ప్రారంభమయ్యే కళ్యాణ వేడుకలు వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేషంగా నిత్యపూజలు, అభిషేకం, అర్చనలు,



హారతి, మంత్రపుష్పం తో ప్రారంభమై ఉదయం 9-30 నుండి కళ్యాణ వేదికపై శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలకు నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం జూలపల్లి రొంపి కుంట పెంచికలపేట పేరపల్లి సిద్ది పల్లె, రాజాపూర్, కిష్టం పల్లె తో పాటు గొల్లపల్లి అన్ని గ్రామాల్లోని కళ్యాణ వేడుకలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు పానకం, వడపప్పు మహా ప్రసాదంగా అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

**- శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం యొక్క ప్రాముఖ్యత**

సత్యానికి న్యాయానికి ధర్మానికి ప్రతిరూపమైన శ్రీ రామచంద్రుల కళ్యాణ వేడుకలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో గ్రామాల్లో నిర్వహిస్తుండడం సంప్రదాయంగా వస్తోంది. అందుకే రామ రాజ్యం రావాలి అని అందరూ కోరుకుంటు న్నారు. పాతివ్రత్యానికి సీతాదేవి, పిత్రు వాక్య పరిపాలనకు రామచంద్రుడు చిరస్థాయిగా నిలిచిపోయారు. శ్రీరాముని దివ్య చరిత్రను కీర్తించిన వాల్మీకి ధన్యుడయ్యారు. మానవజాతిని తీర్చిదిద్ది ధార్మిక జీవనం ఎంత మహోన్నతమైన దో రామాయణం ద్వారా బోధపడుతుంది. అందుకొరకే భారతీయులందరూ శ్రీరామచంద్రుని ఆరాధ్య దైవంగా పూజిస్తారు. శ్రీ మహావిష్ణు రామావతారం చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రం రోజున జన్మించారు. శ్రీ రామ జపాన్ని పఠిస్తే అంతా శుభం జరుగుతుంది. శ్రీరాముడు అయోధ్య లో జన్మించి అయోధ్య వాసులను తరింపజేశారు.

# బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

## - సన్న బియ్యం పంపిణీ పట్ల మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

## - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య, మంథని**

బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ పేదవారు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ



కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రభుత్వంపై 3వేల నుంచి 4 వేల కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతున్నా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తమ ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు. పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకే రైతులకు 500 బోనస్ ఇచ్చి సన్నవడ్లు పండించడానికి వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఐలి శ్రీనివాస్, కల్వల రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సవాయి గట్టయ్య, ఇల్లుటం వెంకటేశం, అవునూరి రాజేశం, కస్తూరి రవి, రాజబాబు, చంద్ర మూర్తి, కొత్త ప్రవీణ్, సిరిశెట్టి అశోక్, సదానందం, ముప్పిడి సురేష్, మరిశెట్టి కుమార్, మహిళా అధ్యక్షురాలు హస్సేన్ బి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆకుల జయంత్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షు డిగా ఆకుల జయంత్ ఎన్నిక య్యారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో జయంత్ కుమార్ మరోసారి అధ్యక్షుడిగా గెలుపొందాడు. ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష పదవికి పోటీ పడగా తన సమీప అభ్యర్థి చింతకింది శ్యామ్ పై 12 ఓట్ల తేడాతో జయంత్ కుమార్ గెలుపొందారు.

**- గెలిచిన అభ్యర్థులు వీరే**

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఆకుల జయంత్,ఉపాధ్యక్షులుగా బొడ్డ పరుశురాం,ప్రధాన కార్యదర్శిగా ఆడెపు మహేందర్,సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్,కోశాధికారిగా వంకాయల శ్రీకాంత్ ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా చౌటపల్లి వెంకటేశం,ప్రభాకర్ రావు వేణు కుమార్,బుస్స రామనాథం,దుమాల రాము,జంగిలి రాజు,ముండ్రాయి శ్రీనివాసులు ఎన్నిక య్యారు.కాగా గెలుపొందిన నూతన పాలకవర్గ సభ్యులను జర్నలిస్టు సంఘాల నాయకులు పలువురు రాజకీయ సంఘాల నాయకులు అభినందించారు.

## శ్రీరామనవమి సందర్భంగా శ్రీ రామసేన యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

**సూర్య,ముస్తాబాద్**

శ్రీ మంగళగడ్డ వీరాంజనేయ స్వామి ఆలయం లొ జరిగిన సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి తరలి వచ్చిన భక్తులకు శ్రీ రామసేన యూత్ (పోతుగల్ రోడ్) సభ్యుల చేతి మీదుగా మజ్జిక ప్యాకెట్లు పంపిని చేయటం జరిగింది.దాదాపు 1500 మజ్జిగ ప్యాకెట్లు భక్తులకుపంపిణీ చేయడం జరిగిందని యూత్ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు మండుతున్న నేపథ్యంలో వేసవి తాపం నుండి భక్తులకు ఉపశమనం కలిగించడానికి శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన మజ్జిగ వితరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగిందన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి ఆధ్వ ర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిం చారు, అనంతరం వారు తినడం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షులు మాదుగుల లింబాద్రి, బండారి మహేష్ భానోత్ తిరుపతి నాయక్, బట్టు పీర్య, మాలోత్ ప్రకాష్,శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి,భాస్కర్,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**సూర్య, బోయినపల్లి**

మండల కేంద్రంలో శ్రీ సీతారామ చంద్ర స్వాముల కళ్యాణాన్ని అత్యం త వైభవంగా నిర్వహించారు. బోయినపల్లితో పాటు నిలోజిపల్లి, తడగొండ తదితర గ్రామాల భక్తు లు స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లిలో శ్రీ సీతారామచంద్ర స్వాముల ఉత్సావిగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి వేద పండితుల మంత్రోత్సరణల మధ్య కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అంద జేశారు. ఈ కార్యక్రమానికి వేములవాడ ఆలయ మాజీ చైర్మన్ చెన్నాడీ కమలాకర్ రావు మాజీ సర్పంచ్ గుంటి లత శ్రీ శంకర్, తడగొండ మాజీ సర్పంచ్ చింతం రమేష్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, బిజెపి మండల నాయకులు గుడి రవీందర్ రెడ్డి, శ్రీ సీతారామచంద్ర ఆలయ కమిటీ చైర్మన్ బొజ్జ ప్రభాకర్, శివాలయ చైర్మన్ బోయిని రాజు, ఆలయ కమిటీ సభ్యులు,హనుమాన్ భక్తులు, మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బి టి రణదీవే స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపనకై కృషి

**సూర్య, మంథని**



మంథనిలో విద్యార్థి యువత కార్యాల యంలో కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతి కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ బిటి రణదీవే స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూ కార్మిక కష్టజీవుల హక్కుల కోసం రాజిలెని పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ దేశంలో కార్మిక సంఘాలకు కేంద్రబిందువుగా ఉన్న విప్లవకర ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ని స్థాపించడంలో కామ్రేడ్ రణదీవే ప్రముఖ పాత్ర వహించారని అన్నారు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక సాధన కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించాలని అన్నారు ఆయన ఇచ్చిన స్ఫూర్తి తో కార్మిక రాజ్య స్థాపన కోసం పోరాటాలను కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బిక్షపతి, సిపెల్లి రవీందర్, సహాయ కార్యదర్శి జి జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,నాయకులు ఆర్ల సందీప్, జి.సురేష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**సూర్య, సుల్తానాబాద్**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాల్లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం మండలం లోని ఐతరాజ్ పల్లి గ్రామంలోని సీతారాముల ఆలయంలో, పట్టణంలోని స్థానిక పెరిగిద్ద హనుమాన్ దేవాలయంలో, శాస్త్రినగర్ భక్తాంజనేయ ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సీతారాములకు, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ దంపతులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ దంపతులు, ఆకుల రామేశ్వర రావు దంపతులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి దంపతులు, మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ దంపతులు కళ్యాణం లో పాల్గొని సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మహిళలు స్వామి వారికి ఓడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాముల వారి కళ్యాణం కనులారా తిలకించారు. శ్రీరామా సినిమాస్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఆకుల మల్లయ్య జ్ఞాపకార్థం కుమారుడు ఆకుల రామేశ్వర్ రావు భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛమైన మంచినీరు ఏర్పాటు చేశారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని కనులారా తిలకించారు.

## ముందస్తు బడిబాట

**- సర్కారు బడి పిలుస్తుంది**

**సూర్య, మల్లాపూర్**

మండలంలోని రేగుంట గ్రామంలో ప్రభుత్వ పాఠ శాల ఉపాధ్యాయులు ఆది వారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతి కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ బాబు మా ట్లాడుతూ..పాఠశాలలో విద్యార్థులకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ద్వారా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియంలో విద్య అందుతుందని, క్రమశిక్షణ తో కూడిన విద్యాబోధన అందిస్తున్నామని సకల వస తులు కల్పిస్తున్నామని అన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించా లని కరపత్రాలు పంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిం చారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచేందుకు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.నర్సింగరావు, పి.అనిల్, ఎం.రాజరత్నం, డి.గోవర్ధన్, పి.శైలజ పాల్గొన్నారు.